


మాచర్ల: దుర్గి బీసీ హాస్టల్‌లో చాలీచాలని దుప్పట్లతో సరిపెట్టుకుంటున్న విద్యార్థులు

హాస్టల్లో.. అన్నీ కష్టాలే



నరసరావుపేటలోని కలెక్టరేట్ సమీపంలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో విరిగిపోయిన కిటికీ తలుపులు



అద్దంకి పట్టణంలోని రాంనగర్ ఎస్సీ బాలుర వసతి గృహం బాత్‌రూం డోర్లకు లేని తలుపులు

తల్లిదండ్రులు, బంధువులు, అయినవారందరికీ దూరంగా ఉంటూ నాలుగక్షరాలు నేర్చుకుందామని సంక్షేమ వసతి గృహాలకు వచ్చిన చిన్నారుల కష్టాలు అన్నీ ఇన్నీ కావు. సంక్షేమ వసతి గృహాల్లో కనీస వసతులు లేక వారు పడుతున్న అగచాట్లకు అంతే లేదు. నాలుగు ముక్కలు నేర్చుకుని ప్రయోజకులవుదామనుకున్న వారికి ఆ భాగ్యం ఎంతవరకూ దుక్కుతుందో ఏమో తెలియదుగానీ, వారు హాస్టళ్లలో నిత్యం పోరాడుతూనే ఉండాల్సి వస్తోంది. వసతి గృహాలకు బిల్లుల బకాయిలు పేరుకుపోయాయి. వసతి గృహాల నిర్వహకులు అందినకాడికి అప్పులు చేసి విద్యార్థుల ఆకలి తీరుస్తున్న దుస్థితి. ఇది ఒక్క సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లోనే నెలకొంది. బీసీ సంక్షేమ వసతి గృహాలకు మాత్రం ఇటీవల బిల్లుల బకాయిలు చెల్లింపులు జరిగాయి. ఎస్సీ వసతి గృహాలకు ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ఒక్క రూపాయి కూడా చెల్లించలేదు. వసతి గృహాలకు నిధులు విడుదల చేయకుండానే ఖచ్చితంగా మెనూ అమలు చేయాలని ఉన్నతాధికారుల ఆదేశాలు ఇస్తుండటం గమనార్హం. వసతి గృహాల నిర్వాహక అధికారులు తమ బంగారం కుదువ పెట్టి కూడా అప్పులు తెస్తున్న పరిస్థితి.. ఇదిలా ఉంటే ఫ్యానులు తిరగక, దోమతెరలు లేక పిల్లలు ప్రతి రోజూ దోమలతో యుద్ధం చేయాల్సి వస్తోంది. శీతాకాలం చలితో పోరాటం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఎప్పుడో విద్యా సంవత్సరం ఆరంభంలో ఇవ్వాల్సిన దుప్పట్లు వారికి ఈరోజు వరకూ అందలేదు. ఇలా అష్టకష్టాలతో విద్యార్థుల హాస్టళ్ల జీవితాలు ఉమ్మడి జిల్లాలో నెలకొన్నాయి.

- భోజన బకాయిలు.. 7 నెలలు
- కాస్మోటిక్ ఛార్జీలకూ దిక్కులేదు
- నోట్ బుక్స్.. సామాగ్రి పంపిణీ లేదాయె
- నాలుగు నెలలైనా అందని దుప్పట్లు
- ఫ్యానులు తిరగక, దోమ తెరలు లేక అగచాట్లు
- చలికాలం వచ్చేస్తున్నా ఇదిగో.. అదిగో అంటున్న అధికారులు
- కనీస వసతులు లేక ఇబ్బందులు
- వెంటాడుతున్న మరుగుదొడ్ల సమస్య

ఆంధ్రజ్యోతి విజిట్

-ఆంధ్రజ్యోతి, (బాపట్ల బృందం)

ప్రభుత్వ వసతిగృహాల నిర్వహణ ప్రశ్నార్థకంగా మారుతోంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో గత విద్యా సంవత్సరం జనవరి నుంచి బిల్లులు చెల్లించలేదు. ఆ ప్రభుత్వం వసతిగృహాల నిర్వహణను పూర్తిగా గాలికివదిలేసిం ది. జనవరి, ఫిబ్రవరి బిల్లులు రెండు రోజుల క్రితం ప్రభుత్వం విడుదల చేసింది. ఈ విద్యా సంవత్సరం లో కూడా నేటివరకు ఒక్క రూపాయి కూడా వసతి గృహాలకు నిధులు విడుదల చేయలేదు. ఏడు నెలలు గా వసతిగృహాల బిల్లులు విడుదల కాలేదు. రూ.కోట్ల ల్లో బకాయిలు పేరుకుపోయాయి. కాస్మోటిక్ ఛార్జీలు సైతం విద్యార్థులకు అందలేదు. చివరకు నోటు పుస్తకా లు, దుప్పట్లు, ప్లేట్లు, ట్రంకు పెట్టె తదితర సామగ్రి ఈ విద్యా సంవత్సరంలో ఒక్కరికి కూడా పంపిణీ చేయలేదు. బిల్లుల బకాయిలు పేరుకుపోవడంతో నిర్వాహక అధికారులు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. విద్యా ర్థుల కడుపు మాడ్చలేక.. అప్పులు తీర్చలేక.. బిల్లులు రాక దిక్కుతోచని స్థితిలో హెచ్‌డబ్ల్యువోలు కొట్టుమి ట్టాడుతున్నారు. ఈ నేపథ్యంలో నిర్దేశించిన భోజన పట్టికను అమలుచేయలేక నిర్వహణ అధికారులు చేతులెత్తేస్తున్నారు. భోజన బిల్లులు విడుదల చేయకపోవడంతో నిర్వాహకులు విద్యార్థుల ఆకలిని తీర్చలేకపోతున్నారు. కాస్మోటిక్ ఛార్జీలు 9 నెలలుగా చెల్లించలేదు.

కాస్మోటిక్ ఛార్జీలకూ దిక్కులేదు

ప్రభుత్వం మాత్రం నెల వారీ కాస్మోటిక్ ఛార్జీల నగదు ఇవ్వడం లేదు. దీంతో తలకు నూనె కొనాలన్నా, స్నానానికి సబ్బు కావాలన్నా ఇంటివైపు చూడక తప్పడంలేదు. విధిలేక ప్రతి నెలా తమ తల్లిదండ్రులను ఖర్చులకు డబ్బులు పంపమని అడగడం పరి పాటిగా మారింది. వసతిగృహాలల్లోని విద్యార్థులకు ప్రతినెలా కాస్మోటిక్ ఛార్జీల కింద 3 నుంచి 6వ తరగతి బాలికలకు రూ.110, బాలురకు రూ.100 అందజేయాల్సి ఉంది. 7నుంచి 10వ తరగతి వరకు బాలికలకు రూ.160, బాలురకు రూ.125 చొప్పున తలనూనె, సబ్బులు ఇతర సామాగ్రి కొనుగోలుకు ఇ స్తుంటుంది. బాలురకు రూ.30చొప్పున హెయిర్ కటింగ్ ఛార్జీల కింద అదనంగా విడుదలచేస్తుంది. ఈ సొ మ్ము ను ప్రభుత్వం చెల్లించకపోతుండటంతో విద్యార్థులు ఇంటికెళ్లి తమ అవసరాల నిమిత్తం డబ్బు తెచ్చు కుంటున్నారు. ఇది తల్లిదండ్రులకు భారంగా మారుతోంది.

కనీసం దుప్పట్లు పంపిణీ లేదాయె..

విద్యా సంవత్సరం ప్రారంభంలో వసతి గృహాల్లో చేరే విద్యార్థులకు కొంత సామాగ్రిని ప్రభుత్వం పంపిణీ చేస్తుంది. వసతి గృహాలు తెరిచి రెండు నెలలు గడిచినా నేటి వరకు విద్యార్థులకు ఎటువంటి సామాగ్రి అందజేయలేదని నిర్వహకులు తెలిపారు. ప్రతి విద్యార్థికి నోట్ పుస్తకాలు, దుప్పట్లు, ప్లేట్, గ్లాసు, ట్రంగ్ పెట్టె తదితర సామాగ్రిని పంపిణీ చేయాలి. ఇవేవి నేటి వరకు విద్యార్థులకు అందజేయలేదు. వీటిని కూడా పంపిణీ చేయలేదంటే వసతి గృహాల నిర్వహణపై పాలకుల చిత్త శుద్ధిని తెలియజేస్తోంది.

కనీస వసతులకు నిధులు లేవాయే

వసతి గృహాల నిర్వహణకు నిధులు విడుదల కావడంలేదు. కొన్ని నెలలుగా ఇదే పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లు సంబంధితులు వాపోతున్నారు. చివరకు బల్బు మాడిపోయినా దానిని మార్చాలన్నా వారి జేబులో నుంచి ఖర్చు చేయాల్సిందే. మరుగు దోడ్ల నిర్వహణ, తాగునీటి, అవసరమైన మరమ్మతులకు ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కావడంలేదు. కనీస వసతులకు హెచ్‌డబ్ల్యువోలు సొంతంగా ఖర్చు చేయాల్సిన దుస్థితి నెలకొందన్న విమర్శలున్నాయి. వైసీపీ పాలనలో వసతి గృహాలపై నిర్లక్ష్యపు గ్రహణం పట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వసతి గృహాలకు మహర్దశ పడుతుందని ఆయా వర్గాల తల్లి దండ్రులు ఆశించారు. అయితే కూటమి ప్రభుత్వంలో కూడా వసతి గృహాల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో తల్లి దండ్రుల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.

బాపట్ల జిల్లాలో హాస్టల్స్ గమనించినట్లయితే స్నానాల గదులకు తలుపులు లేవు, కిటికీలకు రెక్కలు లేకపోవడంతో దుప్పట్లు అడ్డంగా కట్టిన వైనం, ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోక పెచ్చు లూడుతున్న హాస్టల్ భవనాలు, సెప్టిక్ ట్యాంకుల పరిస్థితి అధ్వానం, ఒకే దోమతెరలో ముగ్గురు విద్యార్థులు తలదాచుకోవాల్సి రావడం, వసతి గృహాలు ఎదురుగానే మురికికూపాలుగా మారిన చెరువులు, హాస్టల్స్‌లో లైట్లు సరిగా లేకపోవడంతో సెల్ ఫోన్ టార్చ్ ఆధారంగా వంట చేయాల్సిన దుస్థితి

- జిల్లాలో మొత్తం 64 వసతి గృహాలు ఉండగా ఇందులో ఎస్సీ వెల్ఫేర్ విభాగం కింద 27 ఉన్నాయి. వీటిలో ప్రీమెట్రిక్ 15, పోస్ట్ మెట్రిక్ 12గా ఉండగా 1400 మంది విద్యార్థులు ఉంటున్నారు. బీసీ వెల్ఫేర్ కింద 27 హాస్టల్స్ ఉండగా ఇందులో ప్రీమెట్రిక్ 19, పోస్ట్ మెట్రిక్ 8 గా ఉన్నాయి. వీటిలో 1000 మంది వరకు విద్యార్థులు వసతి పొందుతు న్నారు. ఇక ట్రైబల్ వెల్ఫేర్ కింద మొత్తం 10 వసతి గృహాలు ఉండగా ఇందులో ప్రీమెట్రిక్ 2, పోస్ట్ మెట్రిక్ 2, గురుకులాలు 6 ఉన్నాయి. వీటిలో 1300 మంది విద్యార్థుల వరకు ఉంటున్నారు

పరిశీలనలో వెల్లడైన ఇక్కట్లు....

బాపట్ల పరిధిలోని సంజయ్ గాంధీ కాలనీలో ఉన్న ఎస్టీ హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు దోమతెరలు కూడా సరిపడా అందించకపోవడంతో ఒకే దానిలో ముగ్గురు విద్యార్థులు తలదాచుకోవాల్సిన పరిస్థితి ఉంది. వంటగదిలో లైట్లు లేకపోవడంతో సెల్‌ఫోన్ టార్చ్ సాయంతో వంట చేయడంతో పాటు వసతి గృహం ఎదురుగానే దుర్గంధం వెదజల్లే చెరువు ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చీరాల పట్టణ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్ నిర్వహణ అధ్వానంగా మారింది. ఎస్సీ బాలికల హాస్టల్స్ మరుగుదొడ్లకు డోర్లు కూడా లేని పరిస్థితి ఉంది. అద్దంకి రాంనగర్‌లోని ఎస్సీ హాస్టల్‌లో మరుగుదొడ్లు పనిచేయకపోయినా పట్టించుకునే వారులేరు. సింగరకొండ రోడ్డులోని హాస్టల్ గదులకు తలుపులతో పాటు కిటికీలు లేని పరిస్థితి. బాపట్ల మండల పరిధిలోని స్టూవర్ట్‌పురం గ్రామంలో ఉన్న ఎస్టీ గురుకుల వసతి గృహంలో అరకొరగానే దుప్పట్లు పంపిణీ చేశారని విద్యార్థులు చెబుతున్నారు. భవనం శిథిలావస్థకు చేరడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతోందనని బిక్కుబిక్కుమంటూ విద్యార్థులు కాలం వెళ్లదీస్తున్నారు.

- రేపల్లె పట్టణంలోని జూనియర్ కళాశాల వెనుకబాగంలో ఉన్న ఎస్సీ కళాశాల విద్యార్థుల వసతి గృహంలో ఐదు సంవత్సరాలుగా ప్రతినెల మెయింటినెన్స్ క్రింద ఇచ్చే నిధులు వచ్చిన దాఖలాలు లేవు. మొత్తం 160ట్యూబ్‌లైట్లు, 80సీలింగ్ ఫ్యాన్లు ఉన్నాయి. వాటిల్లో సగంపైనే పనిచేయని దుస్థితి. వసతి గృహంలో 90మంది విద్యార్థులు ఉంటున్నారు. ఐదు సంవత్సరాలుగా విద్యార్థులకు దుప్పట్లు ఇచ్చిన దాఖలాలు లేవు. ఇంటి దగ్గర నుంచి తెచ్చుకున్న దుప్పట్లతో కొంతమంది చలికి వణుకుతూ దుప్పట్లు లేకుండానే నిద్రిస్తున్నారు. ఈవసతి గృహానికి రూ.8లక్షల64వేల524రూపాయలు కరెంటు బిల్లు పెండింగ్‌లో ఉంది.ఎస్సీ బాలుర వసతి గృహంలో రూ.2.30లక్షలు విద్యుత్ బకాయిలు పెండింగ్ ఉంది. పాతభవనం కావటంతో శ్లాబ్‌లు పెచ్చులూడిపోయి ఇనుపసువ్వలు బయట పడ్డాయి. విద్యార్థులు ఎప్పుడు ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోనని బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు.
- రాబోయేది శీతాకాలం కూడా కావడంతో భవనాల మరమ్మతుల తో పాటు విద్యార్థులకు సరిపడా దుప్పట్లు అందించడంతో పాటు స్నానాల గదులకు డోర్లు బిగించేలా చూడడం, పారిశుద్ధ్య పనులు చేయడం చేస్తేనే వసతి గృహాల పరిస్థితి మెరుగుపడే అవకాశం ఉంది

ఉండాల్సింది 6,000 వరకు...

జిల్లాలోని ఉన్న 64 వసతి గృహాల పరిధిలో 6,000 మంది విద్యార్థుల వరకు అడ్మిషన్లు ఉండేలా చూడాలనేది ప్రభుత్వ ఆదేశంగా ఉంది. కానీ ప్రస్తుతం ఉన్న విద్యార్థుల సంఖ్య 3,700 మంది మాత్రమే కావడం గమనార్హం. ఇందులో ఎస్సీ వెల్ఫేర్‌కు సంబంధించిన మూడు వసతి గృహాల్లో జీరో అడ్మిషన్లు నమోదయ్యాయి. హాస్టల్ భవనాల్లో దాదాపు సగం వరకు ప్రైవేటు భవనాల్లోనే నడుస్తున్నాయి. వీటికి అద్దె చెల్లించే విషయంలో కూడా గత ప్రభుత్వం ఎడతెగని నిర్లక్ష్యం ప్రదర్శించింది. ఇక ప్రభుత్వ భవనాల్లోనే నడుస్తున్న వసతి గృహాలు పరిస్థితి అయితే మరీ అధ్వానం. పై స్లాబులు పెచ్చులూడుతూ దర్శనమివ్వడంతో పాటు బాత్‌రూం డోర్లకు తలుపులు లేక ఆరుబయటే స్నానాలు చేయాల్సిన దుస్థితి నెలకొంది.



నరసరావుపేటలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో చిరిగిపోయిన కిటికి మెస్



రేపల్లె : ఎస్సీ బాలుర వసతి గృహంలో శ్లాబ్ పెచ్చులూడి ప్రమాదకరంగా మారిన దుస్థితి



రేపల్లె : ఎస్సీ బాలుర వసతి గృహంలో ఫ్లోరింగ్ చిద్రమైన దుస్థితి



బాపట్ల : సంజయ్ గాంధీ కాలనీలో ఉన్న ఎస్సీ హాస్టల్‌లో సెల్ ఫోన్, టార్చ్ లైటు వెలుతురులో చేస్తున్న వంట



రేపల్లె: ఎస్సీ కళాశాల వసతి గృహంలో కిటికీ తలుపులు లేకపోవటంతో దుప్పట్లు కట్టుకున్న విద్యార్థులు



వినుకొండ: బీసీ హాస్టల్‌లో విరిగిపోయిన కిటికీ తలుపులు



బాపట్ల పట్టణంలోని సంజయ్‌గాంధీ ఎస్టీ హాస్టల్లో ఒకే దోమ తెరలో తలదాచుకున్న ముగ్గురు విద్యార్థులు

సాగు నీటి సంఘాల.. ఎన్నికల నగారా

- ప్రకటన జారీ చేసిన కలెక్టర్ అరుణ్‌బాబు
- 274 నీటి సంఘాలకు నవంబర్ 21న పోలింగ్
- 40 రోజుల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తి
- కౌలు రైతులకూ ఓటు హక్కు
- పల్లెల్లో రైతు వర్గాల్లో ఎన్నికల సందడి
- పట్టు సాధించేందుకు ప్రధాన పార్టీల కసరత్తు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

సాగు నీటి సంఘాల ఎన్నికల నగారా మోగింది. పల్నాడు కలెక్టర్ అరుణ్‌బాబు ఇందుకు సంబంధించిన ప్రకటనను సోమవారం విడుదల చేశారు. ఎన్నికల ప్రకటన విడుదలలో జల వనరుల శాఖ ఎస్ఈ, ఎన్నికల అధికారి పి.కృష్ణమోహన్, డీఈఈ నరేంద్ర పాల్గొన్నారు. నాగార్జునసాగర్ కుడికాలువ పరిధిలోని పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాలో

(మిగతా 8వ పేజీలో...)



కంప చెట్లతో మూసుకుపోయిన గోవిందాపురం మైనర్ కాలువ

అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

ఎస్పీ తుషార్‌డూడి

బాపట్ల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : విధినిర్వాహణలో అశువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని ఎస్పీ తుషార్‌డూడి పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణదినోత్సవం సోమవారం బాపట్ల పట్టణ పోలీసుస్టేషన్ ప్రాంగణంలో నిర్వహించారు. అమరవీరుల స్థూపానికి ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, అధికారులతో కలిసి నివాళులు అర్పించారు. అడ్మిన్ ఆర్ఐ షేక్.మౌలుద్దీన్ పెరేడ్ కమాండర్‌గా వ్యవహరిస్తూ ముఖ్య అతిథులకు గౌరవవందనం సమర్పించి పోలీసు వాయిద్యాలతో స్మృతి పేరెడ్ నిర్వహించారు. అమరవీరుల వివరాలతో ఉన్న షహీద్‌పుస్తక్‌టో లిని ఆర్ఎస్ఐ ఎన్.గోపిధీరేచ ల్‌లో వచ్చి ముఖ్యఅతిథికి అందించారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వర్, డిఎస్పీ జి.రామాంజనేయులు, చీరాల డిఎస్పీ పి.జగదీష్‌నాయక్, రేపల్లె డిఎస్పీ ఎ.శ్రీనివాసరావు, ఎఆర్‌డి ఎస్పీ ఎస్.చంద్రమోహన్‌లు, పోలీసు అమరవీరుల స్థూపం వద్దకు చేరుకొని అంకితభావంతో సేవలందిస్తూ ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగధనులందరికి పుష్పగుచ్ఛాలతో ఘన నివాళులు అర్పించారు. ధైర్య సాహసాలతో ప్రజా సేవ చేస్తూ అసాం ఘిక శక్తులతో పోరాడుతూనే అశువులు బాసిన పోలీసు వీరులను స్మరించుకుంటూ 2నిమిషాలు మౌనం పాటించారు. షహిద్‌పుస్తక్‌టోలిలో ఉన్న అమరవీరుల పేర్ల ను అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వర్ చదివి వినిపించారు. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా 214మంది తమ ప్రాణాలను కోల్పోయారని వారిలో ఇద్దరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలో మృతి చెందారని శ్రద్ధాంజలి ఘటించారు.



అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎస్పీ తుషార్ డూడి, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తదితరులు

అనంతరం అక్కడ జరిగిన సభలో ఎస్పీ మాట్లాడుతూ నేరాలను నియంత్రించటలో, శాంతిభద్రతలు పరిరక్షించటంలో పోలీసుశాఖ విశేష కృషి చేస్తుందన్నారు. శాంతిభద్రతలు పరిరక్షించటంలో పోలీసు చే స్తున్న కృషిని, వారి త్యాగాలను, విధులను ప్రజలకు తెలియజేసేందుకు అక్టోబరు 21వ తేదీ నుండి 31 వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు.

విధినిర్వహణలో అశువులు బాసిన పోలీసులకు ఘననివాళులు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. పోలీసు అమరవీరుల త్యాగఫలితంగానే శాంతిభ ద్రతల సంరక్షణ జరుగుతున్నదన్నారు. స్వేచ్ఛావాయువులు పీల్చుకుంటున్నామన్నారు. రాజ్యాంగ విలువలకు కట్టుబడిఉంటూ సిద్ధాంతాలకు లోబడి పనిచేయటం అభినందనీయమన్నారు. నేరాలు చేసేవారిని కట్టుదిట్టం చేయటం వారికి శిక్షలు పడేవిధంగా పోలీసు వ్యవస్థ పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా విధినిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరవీరుల కుటుంబాలను సత్కరించారు. అనంతరం పురవీధులలో ప్రదర్శన చేసి అంబేద్కర్‌సర్కిల్‌లో మాన వహారం ఏర్పడ్డారు. ఈ కార్యక్రమంలో పోలీసుఅధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బాపట్ల అంబేద్కర్ సర్కిల్‌లో మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు, పోలీసు అధికారులు

ఆన్‌లైన్ విచారణకు చొక్కా లేకుండా వచ్చిన వ్యక్తి

- హైకోర్టు వర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు

తుళ్లూరు, అక్టోబరు 21: (ఆంధ్రజ్యోతి) ఒంటిపై చొక్కాలేకుండా ఓ వ్యక్తి ఆన్‌లైన్ విచారణలోకి రావడాన్ని హైకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఈ నెల 15న హైకోర్టులో కేసుల విచారణ జరుగుతుండగా కోర్టు నంబర్. 17లో కిట్టు అనే ఓ వ్యక్తి లాగిన్ అయ్యాడు. ఒంటిపై చొక్కా లేకుండా మంచంపై పడుకొని మాట్లాడుతూ కేసు విచారణకు ఆటంకం కలిగించాడని తుళ్లూరు ఎస్సై అంకమ్మరావు తెలిపారు. ఈ వ్యవహారంపై హైకోర్టు వర్గాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బీఎన్‌ఎస్‌ఎస్ సెక్షన్ 267, 292. ఐటీ చట్టం సెక్షన్ 67 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

రూ.10 నాణేలు చట్టబద్ధమైనవి



చిల్లరగా నాణేల్ని చేస్తున్న బ్యాంకు అధికారులు

గుంటూరు (తూర్పు), అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): రూ.10 నాణేలు చట్టబద్ధమైనవని, అవి రోజు వారి లావాదేవీలకు వినియోగించుకోవచ్చని బ్యాంక్ ఆఫ్ బరోడా రీజనల్ మేనేజర్ ఎస్.కె. కిరణ్ రెడ్డి తెలిపారు. సోమవారం లక్ష్మీపురం బ్యాంక్ ఆఫ్ బరోడా శాఖ ఆధ్వర్యంలో ఖాతాదారుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలామందిలో పది రూపాయల నాణెం చెల్లదన్న అపోహ ఉందనీ, దానిని తొలగించేందుకు ఈ సదస్సును ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అనంతరం రూ.60 వేలకుగానూ చిల్లరగా రూ.10 నాణేలను వినియోగదారులకు అందజేశారు. బ్యాంకు సిబ్బంది కె.వెంకటరమణరావు, ప్రసన్నా, శ్రీనివాసరావు, అశ్వత్ నారాయణ, ఖాతాదారులు సంజీవరెడ్డి, వి.కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

పోలీస్ అమర వీరులకు నివాళి

పెదకాకాని, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో అధికారులు ఘనంగా నిర్వహించారు. అమర వీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. విజయవాడ జోన్ ఎస్పీఎఫ్ కమాండెంట్ ముద్దాడ శంకర్రావు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ సిబ్బంది చేసే త్యాగాలు మరువలేనివని అన్నారు.

చంద్రబాబు ముందుచూపుతోనే భారీగా గ్రాంట్లు

- బీజేపీతో పొత్తుపై పెదవి విరుపునకు ఇదే సమాధానం
- రూ. 15 వేల కోట్లతో మహానగరంగా అమరావతి
- కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని



ప్రత్తిపాడులో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

గుంటూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): 'బీజేపీతో పొత్తు పెట్టుకోవడంలోనే చంద్రబాబు ముందుచూపు, దార్శనికత కనిపిస్తోంది. ఎన్నికల సమయంలో బీజేపీతో పొత్తుపై చాలా మంది పెదవి విరిచారు. కానీ అధినేత చంద్రబాబు పొత్తుకే మొగ్గు చూపారు. ఆ ముందు చూపుతోనే అతి తక్కువ సమయంలో, అద్భుత రీతిలో గ్రాంట్లు రాబట్టగలిగాం. అమరావతి నిర్మాణం కోసం ఇస్తున్న రూ.15వేల కోట్లతో అక్కడ ఒక మహానగరం ఆవిష్కృతమవబోతోంది. అమరావతికి నాడు ప్రాణం పోసిన చంద్రబాబు, ఇప్పుడు ఆ అమరావతిని మహా నగరంగా రూపొందించబోతున్నారు. అదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఘనత' అంటూ కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సీఎం చంద్రబాబు దార్శనికతను కొనియాడారు. ప్రత్తిపాడు నియోజకవర్గ కేంద్రంలో సీసీ రోడ్డు శంకుస్థాపనకు సోమవారం వెళ్లిన ఆయనకు ఘన స్వాగతం లభించింది. నాలుగు కిలోమీటర్ల మేర భారీ ర్యాలీతో ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలు, కూటమి పార్టీల కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అతి తక్కువ సమయంలో అద్భుత రీతిలో గ్రాంట్లు రాబట్టగలిగామన్నారు. కొందరు దాన్ని అప్పు అంటున్నారని, ఎవరైనా చదువుకున్న వాళ్లు ఉంటే చూడండి, ఇది అప్పో, గ్రాంటో తెలుస్తుంది అని ఆయన స్పష్టత ఇచ్చారు. రూ.15 వేల కోట్ల నిధులతో ఒక మహానగరం ఇక్కడ రాబోతుందన్నారు. రూ.25 వేల కోట్లకు పైగా నిధులతో రైల్వే లైన్లను కేంద్ర ప్రభుత్వం ఆధునికీకరణ చేస్తుందన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేసే కృషి రాబోయే తరాలకు అద్భుతమైన భవిష్యత్తును అందించబోతోందన్నారు. సీఎం చంద్రబాబు నాడు ఒక విజన్‌తో ఆలోచన చేశారంటే, అది ప్రజాభివృద్ధి కోసమే తప్ప మరేమీ కాదని ఎన్నికల ముందే చెప్పామని గుర్తు చేశారు. వినుకొండ మీదుగా నాలుగు లైన్ల జాతీయ రహదారిని వినుకొండ, తాడికొండ మీదుగా అమరావతిలో కలపబోతున్నామన్నారు. ఐదేళ్లుగా ఆగిపోయిన వంద పడకల ఈఎస్ఐ ఆసుపత్రిని నిరంతరం కృషి చేసి ప్రత్తిపాడుకు తిరిగి తీసుకువస్తున్నామన్నారు. 30 ఏళ్లుగా ఎవరి వల్లా కాని గుంటూరు శంకర్ విలాస్ వంతెనను సాధించామన్నారు. ఐదేళ్ల అధికారంలో ఉండి జగన్ ప్రభుత్వం చేయలేని అభివృద్ధిని కేవలం నాలుగు నెలల్లోని చంద్రబాబు, లోకేశ్ నేతృత్వంలో పరుగులు పెట్టిస్తున్నామన్నారు. జిల్లాలో గంజాయి కనిపించకుండా చేశామన్నారు. గుంటూరు ఛానల్, గుంటూరు డ్రెయిన్, నల్లమడ డ్రెయిన్ సమస్యలకు కూడా త్వరలోనే పరిష్కారం అందించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. రాబోయే 40 ఏళ్లకు సరిపడా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

పనిమనిషిగా చేరి... రూ.37 లక్షల సొత్తు చోరీ

- ఓ వైద్యురాలి ఇంట్లో కిలాడీ లేడి భాగోతం
- దశల వారీగా బంగారు నగలు, నగదు అపహరణ



నిందితుల వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ మురళీకృష్ణ

మంగళగిరి సిటీ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఓ వైద్యురాలి ఇంట్లో పనిమనిషిగా చేరి.. నమ్మకస్తురాలిగా నటించి అదను చూచి అందిన కాడికి దోచుకున్న కిలాడీ లేడీ భాగోతాన్ని మంగళగిరి రూరల్ పోలీసులు బట్టబయలు చేశారు. మంగళగిరి రూరల్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం గుంటూరు నార్త్ సబ్‌డివిజన్ డీఎస్పీ సీహెచ్ మురళీకృష్ణ వివరాలను వెల్లడించారు. చెంగపు వెంకట రమణ అనే మహిళ మంగళగిరి బైపాస్ రోడ్డులోని మిడ్‌వ్యాలీ సిటీ సముదాయంలో ఓ వైద్యురాలి వద్ద నాలుగు నెలల క్రితం పనిమనిషిగా చేరింది. అత్యంత నమ్మకస్తురాలిగా నటిస్తూ దశల వారీగా వైద్యురాలి నివాసంలో చోరీలకు పాల్పడింది. తన సమీప బంధువు అయిన వేముల వెంకన్న సహకారంతో బంగారు నగలు, నగదు, ఖరీదైన సెల్‌ఫోన్లు, మోటారు బైకును అపహరించింది. అయితే, ఇటీవల డైమండ్ నల్లపూసల గొలుసు కనిపించకపోవడంతో అనుమానం వచ్చిన వైద్యురాలు ఈ నెల 15వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన మంగళగిరి రూరల్ పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం, క్లూస్ టీం నివేదికల ఆధారంగా పనిమనిషి వెంకట రమణ ఈ చోరీలకు పాల్పడినట్టు గుర్తించారు. ఆత్మకూరు పరిధిలోని సీకే కన్వెన్షన్ సమీపంలో సోమవారం మధ్యాహ్నం నిందితులైన వెంకట రమణ, వెంకన్నలను అదుపులోకి తీసుకుని విచారించారు. వారి వద్ద నుంచి సుమారు 300 గ్రాముల విలువైన బంగారు ఆభరణాలు, రూ.11 లక్షల 9 వేల నగదు, రూ.లక్షన్నర విలువ చేసే యమహా ఆర్-15 బైకు, రూ.లక్ష విలువ చేసే శాంసంగ్ మొబైల్, రూ.90 వేల విలువ చేసే ఐఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ మొత్తం దాదాపు రూ.37 లక్షలు వుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో మంగళగిరి రూరల్ సీఐ వై.శ్రీనివాసరావు, ఎస్ఐ వెంకట్, సిబ్బంది పాల్గొన్నారు.

కరవు రహిత రాష్ట్రంగా మార్చాలని కోరుకున్నా



చిలువూరులో పూజలు నిర్వహిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

దుగ్గిరాల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని రానున్న ఐదేళ్లలో కరవురహిత రాష్ట్రంగా మార్చాలని గంగానమ్మదేవతను కోరుకున్నానని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మండల గ్రామం చిలువూరులో మూడ్రోజులుగా జరుగుతున్న గంగానమ్మ దేవత దేవస్థానం 12వ వార్షిక ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో మంత్రి నిమ్మల మంగళవారం పాల్గొన్నారు. జగదీష్‌బాబు, రమేష్‌బాబు సోదరులు, అర్చకులు అంజనీకుమార్‌తో కలిసి మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మంత్రి మాట్లాడుతూ, బయోఫర్ సీఈఓ డాక్టర్ రంగిశెట్టి జగదీష్‌బాబు ఆహ్వానం మేరకు వచ్చి అమ్మవారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో యువ నాయకుడు నారా లోకేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతగా జలవనరులశాఖ నుంచి అన్నివిధాల తొలిప్రాధాన్యత ఇచ్చి, ప్రజల రుణం తీర్చుకునేలా పనిచేస్తానన్నారు. డాక్టర్ రంగిశెట్టి జగదీష్‌బాబు సోదరుడు గంగాశ్రీ డాక్టర్ రమేష్‌బాబు మంత్రి నిమ్మలను దుశ్శాలువాతో సత్కరించారు. రంగిశెట్టి జగదీష్‌బాబు, సుభాషిణి దంపతులు అమ్మవారికి అలంకరించేందుకుగానూ 108 చీరెలను సమర్పించారు. తెనాలికి చెందిన చిన్నారి కంతేటి గగనశ్రీ అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులను, అమ్మవారి భక్తిపాటలకు కూచిపూడి నృత్యాభినయం చేసి ఆకట్టుకుంది. ఉత్సవాల అనంతరం వేలాది మంది భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు. ఇన్‌చార్జి ఎంపీపీ షేక్ జబీన్, తెదేపా మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, తోటకూర సీతారామయ్య, మండల జనసేన అధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాస్, సాదిక్, బిట్టూ, కల్కి, ఎంపీటీసీ చిలువూరు రోజమరియమ్మ, యడ్ల సాయికృష్ణ, కేసంనేని వాసుబాబు, విశ్రాంత ఐఆర్ఎస్ ఉద్యోగి రంగిశెట్టి మంగబాబు, సింగులూరి వీరన్న, జ్యోతి, గద్దె శ్రీనివాస్, మండవ మౌళయ్య, ఆలపాటి శ్రీనివాసరావు, జలాలుద్దీన్, దేవభక్తుని రంగప్రసాద్ పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ పార్కు ప్రహరీ నిర్మాణం



ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నరసరావుపేట, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి) : నరసరావుపేట ఎన్‌జీవో కాలనీలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఉద్యానవనంలో కూల్చి వేసిన ప్రహరీని నిర్మించారు. గోడను కూల్చి వేసిన టీడీపీ నాయకుడే తిరిగి నిర్మించాడు. పార్కులో ప్రహరీతో పాటు కళావేదిక కూల్చివేతపై 'ఆంధ్రజ్యోతి'లో వెలువడిన కథనంపై మున్సిపల్ అధికారులు స్పందించారు. కూల్చివేతలకు పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఒకటో పట్టణం పోలీసు స్టేషన్‌లో కమిషనర్ జస్వంత్ ఫిర్యాదు చేశారు. సమాచారం తెలుసుకున్న సదరు వ్యక్తి సోమవారం ప్రహరీ నిర్మించారు. అయితే కూల్చివేసిన కళావేదికను కూడా సదరు వ్యక్తే నిర్మించాల్సి ఉంది.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

తుళ్లూరు, అక్టోబరు 21: (ఆంధ్రజ్యోతి) వెంకటపాలెం వద్ద సీడ్ యాక్సెస్ రోడ్డుపై ప్రమాదం సోమవారం సంభవించింది. ఈ ఘటనలో విజయవాడ ప్రసాదంపాడుకు చెందిన పలగాని రాము(42)మృతి చెందాడు. మృతి చెందిన రాము సెంట్రింగ్ పనులు చేస్తూ ఉంటాడు. రాయపూడి గ్రామంలో పనులు ముగించుకొని తిరిగి వెళ్తుండగా, మారుతి షిఫ్ట్ ఏపీ 39 డబ్ల్యూ 9832 కారు వేగంగా వచ్చి రాము బైకును ఢీకొట్టింది. అతను అక్కడకక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు, ఒక మగపిల్లాడున్నాడు. తుళ్లూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అండర్ - 14 ఉమ్మడి గుంటూరు జిల్లా బాలబాలికల జట్ల ఎంపిక

సత్తెనపల్లి రూరల్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పల్నాడు జిల్లా ఆధ్వర్యంలో మండలంలోని నందిగామ జెడ్పీ హైస్కూల్ క్రీడా మైదానంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అండర్ - 14 ఫుట్‌బాల్ బాల బాలికల జట్ల ఎంపికలు జరిగాయి. ఈ ఎంపికలకు బాలుర విభాగం నుంచి 170, బాలికల విభాగం నుంచి 90 మంది క్రీడాకారులు హాజరైనట్టు పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి నాగభైరు సురేష్ కుమార్ తెలిపారు. జట్లను ఎంపిక చేశామని, ఎంపికైన క్రీడాకారులు అక్టోబరు 25 నుంచి 27వ తేదీ వరకు శ్రీ సత్యసాయి జిల్లా హిందూపూర్‌లో జరిగే 68వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఎంపికైన క్రీడాకారుల వివరాలను ఆయన తెలియ జేశారు. జిల్లా బాలుర జట్టుకు సాయి చరణ్, వై.గోపీచంద్, కె.చిరంజీవి, పి.చరణ్, వై.విజయ రాఘవరెడ్డి, జాన్ అఫ్రాన్, ఎం.మనోహర్, సీహెచ్ హర్షవర్ధన్, గౌరీ శంకర్, భాను, సంజయ్, ఎం. హనీష్, ఎం. సంజయ్, వి.నిఖిల్, తేజ సాయి, షేక్ మహమ్మద్ సైఫుల్లా, సాండ్ బైలుగా క్రాంతి వర్ధన్, అఫ్రాన్, హరినాథ్ ఎంపికయ్యారు. జిల్లా బాలికల జట్టుకు లక్ష్మీప్రసన్న, ఆర్. చైత్రశ్రీ, జి.పుష్పలత, పి.అక్షయ, స్వప్న, దివ్యశ్రీ, శ్రీవల్లి, అలేఖ్య, సీహెచ్ అఖీర, జి.చిన్మయి, టి.త్రివేణి, పి.ప్రవల్లిక, ఎస్. రుచిత, ఎం జాహ్నవి, జి.అను, షేక్ సమీర, శ్రీలక్ష్మి, స్టాండ్ బైలుగా త్రివేణి, మంజుల, వై శిరీషాలు ఎంపికయ్యారు. ఎంపికల ప్రక్రియలో పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరావు, గుంటూరు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు సీహెచ్ వినయ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు లాకు పిచ్చయ్య, అనీల్ దత్త నాయక్, కాకుమాను సునీత, జాలా శిరీష, రియాజ్, షేక్ పెద కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

గాదెవారిపాలెంలో టీడీపీ, జనసేన వర్గాల బాహాబాహీ





ఘర్షణలో గాయపడిన వారు

క్రోసూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : క్రోసూరు మండలం గాదెవారిపాలెంలో మురుగు కాలువలకు పూడికతీసే విషయంలో ఘర్షణ చెలరేగి టీడీపీ, జనసేన వర్గాల వారు బాహాబాహీకి దిగారు. ఈ సంఘటనలో రెండు వర్గాలకు చెందిన ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. టీడీపీకి చెందిన ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే గాదెవారిపాలెంలో మురుగు కాలువలను శుభ్ర పరిచే కాంట్రాక్ట్‌ను జనసేన వారికి అప్పగించారు. ఈ క్రమంలో టీడీపీ వారు తాము కూడా పనులు నిర్వహిస్తామని రంగంలోకి దిగటంతో రెండు వర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. ఇరువర్గాల వారు కర్రలు, పెట్రోల్ సీసాలు, రాడ్లతో ఘర్షణకు దిగారు. రెండు వర్గాలకు చెందిన గాదె సూరయ్య, అంకిపల్లి వేణుగోపాల్, అంకిపల్లి విశ్వేశ్వరరావు, చిమటా వెంకటేశ్వర్లు, చిమటా శ్రీకాంత్, యాదల గంగా పాల్, పిడుగు నాగేశ్వరరావు, కృష్ణవేణి గాయపడ్డారు. టీడీపీకి చెందిన మాజీ వైస్ ఎంపీపీ గాదె సూరయ్యకు తల భాగంలో ఎనిమిది కుట్లు, అంకిపల్లి వేణుగోపాల్‌కు కంటి భాగంలో 15 కుట్లు, చిమటా వెంకటేశ్వర్లుకు ఆరుకుట్లు పడ్డాయి. కృష్ణవేణి అనే మహిళకు తలకు బలమైన గాయమైంది. విషయం తెలిసిన వెంటనే సత్తెనపల్లి డీఎస్పీ హనుమంతరావు, పెదకూరపాడు సీఐ సురేష్, క్రోసూరు ఎస్ఐ నాగేంద్రబాబు హుటాహుటీన పోలీసు బలగాలతో గ్రామానికి చేరుకున్నారు. టీడీపీకి చెందిన శిలాఫలకాన్ని ధ్వంసం చేయటంతో పాటు తమకు చెందిన ఎరువుల దిబ్బలను తొలగించారని, కేవలం జనసేన వారి ప్రాంతాల్లో మాత్రమే మురుగు కాలువల పనులు నిర్వహిస్తున్నారని, ఇదేమని అడిగినందుకు తమ పై దాడులు చేసి కొట్టారని టీడీపీకి చెందిన మాజీ వైస్ ఎంపీపీ గాదె సూరయ్య అన్నారు. గ్రామ సభలు, పల్లె పండుగ ద్వారా గుర్తించిన పనులను గ్రామంలో జనసేనకు చెందిన కొంతమంది నిర్వహించటానికి పూనుకున్నారని, వారిలో కొంతమంది టీడీపీ వారు కూడా ఉన్నారని నియోజకవర్గ జనసేన అధ్యక్షుడు యర్రంశెట్టి రామకృష్ణ అన్నారు.

టీడీపీ వారిపై దాడి

ముప్పాళ్ల అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): తొండపిలో ఆదివారం రాత్రి టీడీపీ కార్యకర్తలపై వైసీపీ వర్గీయులు మారణాయుధాలతో దాడి చేశారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం బోరుపోతు నాగేశ్వరరావు పశువుల షెడ్డును నిర్మించుకునేందుకు రోడ్డుపై ఇసుక, మట్టి వేశాడు. దానిని ఇంటిలోకి మోస్తుండగా, ఎదురుగా ఉండే చింతిరాల అశోక్, సుధీర్‌లు నాగేశ్వరరావుతో ఒక్కడివే చేస్తున్నావు ఎన్నిరోజులు చేస్తావు అంటూ పాత కక్షలను మనసులో పెట్టుకుని ఆదివారం సాయంత్రం గొడవ పెట్టుకున్నారు. తిరిగి మద్యం తాగి సుధీర్, అశోక్‌లతో పాటు మరికొంతమంది కలిసి రాత్రివేళ నాగేశ్వరరావు కుటుంబ సభ్యులపై కర్రలు, రాళ్లు, మారణాయుధాలతో దాడి చేశారు. దాడిలో నాగేశ్వరరావు సోదరులు యోద, భిక్షాలుకు గాయాలైయ్యాయి. సత్తెనపల్లిలో చికిత్స పొందుతున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సోమేశ్వరరావు తెలిపారు.

కలసికట్టుగా ఎదుర్కొందాం!

- యాంటీ బయోటిక్ విచ్చలవిడి వాడకం వద్దు
- నిబంధనలు పాటించని దుకాణాలపై చర్యలు
- డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ఏడీ లక్ష్మణ్ వెల్లడి

ఫటాఫట్



గుంటూరు మెడికల్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రజారోగ్యానికి పెనుసవాల్‌గా మారుతున్న ఔషధ నిరోధకత సమస్యను (యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్) ఔషధ వ్యాపారులతోపాటు పౌర సమాజం కలసికట్టుగా ఎదుర్కోవాలని ఔషధ నియంత్రణ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డి.లక్ష్మణ్ పిలుపునిచ్చారు. నగరంపాలెంలోని ఔషధ నియంత్రణ పరిపాలన కార్యాలయంలో ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. ఔషధ నిరోధకత సమస్యను ఎదుర్కొనేందుకు శాఖాపరంగా తీసుకుంటున్న చర్యలను వివరించారు. అవసరం ఉన్నా, లేకున్నా విచ్చలవిడిగా యాంటీ బయోటిక్ మందులను వాడటం ప్రమాదకరమని హెచ్చరించారు. దీనివల్ల బ్యాక్టీరియాలు ఆ మందును తట్టుకునే శక్తిని సంతరించుకుంటాయని, ఫలితంగా మందులు తమ ప్రభావం కోల్పోతాయని తెలిపారు. దీని కారణంగా చిన్న జబ్బులు కూడా దీర్ఘకాలం వేధిస్తాయన్నారు. ప్రజలు కూడా యాంటీ బయోటిక్ మందులను సొంత నిర్ణయంతో వాడవద్దని ఆయన కోరారు. ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటీ బయోటిక్ మందులు విక్రయించవద్దని రిటైల్ మందుల దుకాణదారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఏడీ లక్ష్మణ్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రిటైల్ మందుల దుకాణాలకు అవసరం లేకున్నా యాంటీ బయోటిక్ మందులు భారీగా డంప్ చేయడం తగ్గించుకోవాలని టోకు ఔషధ వ్యాపారులను ఆదేశించినట్లు చెప్పారు.

వ్యాపారుల్లో పెరుగుతున్న అవగాహన

కొంతకాలంగా తమ శాఖ తీసుకుంటున్న చర్యల ఫలితంగా రిటైల్ ఔషధ వ్యాపార వర్గాల్లో యాంటీ బయోటిక్ మందుల విక్రయాలపై నియంత్రణ జరుగుతోందని అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ తెలిపారు. గతంలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకున్నా యాంటీ బయోటిక్ మందులు విక్రయించిన పలు దుకాణాల లైసెన్స్‌లను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది ఆగస్టులో గుంటూరులోని పది రిటైల్ మందుల దుకాణాలపై తనిఖీ చేయగా, అన్ని చోట్ల చీటీలు లేకుండా యాంటీ బయోటిక్‌లు విక్రయించలేదని చెప్పారు. ఔషధ నియంత్రణ శాఖ చేపట్టిన చర్యలతో సెఫ్ట్రియాక్జోన్ ఇంజెక్షన్లు, సెఫిక్జిమ్ ట్యాబ్లెట్ల విక్రయాలు పూర్తి నియంత్రణలోకి వచ్చినట్లు చెప్పారు. వీటి విచ్చలవిడి అమ్మకాలను పూర్తిగా తగ్గించినట్లు వెల్లడించారు. షెడ్యూల్ హెచ్1 కేటగిరిలో విక్రయించే మందులకు సంబంధించి ఔషధ దుకాణదారులు తప్పనిసరిగా ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించాలని, లేకుంటే శాఖాపరంగా తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

అభివృద్ధిలో పోటీ పడుతున్న తెలుగు రాష్ట్రాలు

- తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



యలమంచిలి శివాజీని సత్కరిస్తున్న తుమ్మల నాగేశ్వరరావు

గుంటూరు(తూర్పు), అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు తెలుగు రాష్ట్రాలు ముందుకు సాగుతున్నాయని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గుంటూరు, బృందావన్‌గార్డెన్స్‌లోని మాజీ ఎంపీ యలమంచిలి శివాజీని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రెండు రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన సంబంధాలు ఉన్నాయని అన్నారు. దీంతో ఉమ్మడి ప్రణాళికలను రూపొందించి మెరుగైన ఫలితాలు సాధిస్తామని తెలిపారు. పోలవరం నిర్మాణ సందర్భంగా ఏపీలో విలీనమైన ఏడు మండలాలు తిరిగి అడగడం లేదని, కేవలం ఏడు గ్రామాలనే అడుగుతున్నామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తిగా ఏపీ భూభాగంలో ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు తెలంగాణ ఎటువంటి అభ్యంతరాలు చెప్పలేదన్నారు. పోలవరం ప్రాజెక్ట్ ముంపు వల్ల తెలంగాణకు నష్టం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరామని తెలిపారు. బ్యాక్ వాటర్ వల్ల వరద వచ్చినప్పుడు భారీగా ముంపు వస్తుంది అన్నారు. భద్రాచలం పట్టణం ఎగువన ఉన్న గ్రామాలను మాత్రమే తెలంగాణలో కలపాలని కోరుతున్నామన్నారు. టీటీడీలో వాటా అడగలేదని సిఫార్సులు లేఖలు ఇస్తే అనుమతి ఇచ్చారని, కానీ వైసీపీ ప్రభుత్వం టీటీడీపై నిబంధనలు పెట్టిందని గుర్తుచేశారు. తెలంగాణలో పామాయిల్ సాగు విపరీతంగా ఉందని, అమ్మకాల విషయంలో కూడా ముందంజలో ఉందన్నారు. ఏపీలో కూడా ఉత్తరాంధ్రాలో ఈ సాగును చేస్తున్నారని వివరించారు.

అధిక బరువుతో వాహనాలను తిప్పకుండా సహకరించాలి

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మేడికొండూరు అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): పరిమితికి మించి అధిక బరువుతో టిప్పర్లను రహదారులపై తిప్పవద్దని రవాణా శాఖ ఉప రవాణా కమిషనర్ కె.సీతారామిరెడ్డి (డీటీసీ) సూచించారు. సోమవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన 'టిప్పర్లు రోడ్డు ఎక్కాలంటే ముడుపులు చెల్లించాల్సిందే' అనే కథనంపై ఆయన స్పందించారు. ఈ మేరకు జిల్లా పౌర సంబంధాల శాఖ ద్వారా ప్రకటన విడుదల చేశారు. మోటారు వాహన చట్టం ప్రకారం అనుమతించిన వాహన బరువుకు మించి అధికలోడుతో వాహనములు ప్రయాణించడాన్ని నిషేధించామని, అనుమతించిన బరువుకు ఐదుశాతం వరకు మార్జిన్ ఇస్తున్నట్లు తెలిపారు. అంతకుమించిన బరువుతో వాహనములు రహదారులలో ప్రయాణించినట్లయితే మోటారు వాహన చట్టం ప్రకారం రూ.20 వేలతో పాటు అదనంగా ప్రతి టన్నుకు రూ. 2వేల వంతున అపరాధ రుసుము విధిస్తామని పేర్కొన్నారు. గత రెండు నెలల్లో అధిక బరువుతో తిరుగుతున్న వాహనాలను గుర్తించి వారిపై 23 కేసులను నమోదు చేయటంతో పాటు జరిమానా విధించినట్లు తెలిపారు. రహదారి భద్రత దృష్టిలో ఉంచుకొని అధిక బరువుతో తిరుగుతున్న వాహనాల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున టిప్పర్ల యజమానులు ఈ విషయాన్ని గుర్తించి అధిక బరువుతో వాహనాలను వినియోగించకుండా ప్రభుత్వానికి, రవాణా శాఖ వారికి సహకరించాలని కోరారు. త్వరలో లారీ ఓనర్స్ అసోసియేషన్ వారితో సమావేశం నిర్వహించి అధిక బరువుతో వాహనాలను తిరగకుండా అవగాహన కల్పిస్తామని తెలియజేశారు.

తేమ శాతం ఎక్కువగా ఉంటే పత్తి కొనలేం

- సీసీఐ జనరల్ మేనేజర్ అమర్నాథ్ రెడ్డి

గుంటూరు సిటీ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం పత్తిలో తేమ శాతం ఎక్కువగా ఉంటే కొనుగోలు చేయలేమని జనరల్ మేనేజర్ పి అమర్నాథ్ రెడ్డి అన్నారు. గుంటూరులోని సీసీఐ ప్రధాన కార్యాలయంలో ఆయన సోమవారం ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. సీసీఐ కేంద్రాలు తెరిచేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అయితే 8 నుంచి 12 శాతం మేరకు మాత్రమే తేమ ఉన్న పత్తిని కొనుగోలు చేయాలన్న నిబంధనలు ఉన్నాయని అన్నారు. కర్నూలు జిల్లా ఆదోనిలో కూడా పత్తిలో ప్రస్తుతం 13 నుంచి 14 శాతం తేమ ఉన్నట్లుగా తేలిందని అన్నారు. ఏకధాటిగా వర్షాలు కురవడం వల్ల పత్తిలో తేమ ఎక్కువగా ఉంటుందని అన్నారు. పత్తిలో మైక్రో నేయర్ 5 శాతం వరకు ఉన్నా ధర తగ్గింపుతో కొనుగోలు చేసే అవకాశం ఉంటుందన్నారు. సెంటర్ ఇన్‌చార్జిలు ప్రతిరోజు పత్తిలో ఉన్న తేమను యంత్రాల ద్వారా కొలుస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో 33 సీసీఐ కేంద్రాల ఏర్పాటుకు అనుమతి ఉందని అన్నారు.ఆయా కేంద్రాలకు సంబంధించి 90 మిల్లుల కి పైగా టెండర్లు దాఖలు చేశాయని అన్నారు. అయితే 31 కేంద్రాలకు సంబంధించిన టెండర్లు ఇప్పటికే ఖరారు చేశామని చెప్పారు. మిగిలిన రెండు సెంటర్ల వివరాలు కూడా కేంద్రానికి పంపామన్నారు. గుంటూరు జిల్లాలో 5, పల్నాడులో 7, బాపట్లలో 2, ఎన్టీఆర్ జిల్లాలో 6, ఏలూరులో 1, కాకినాడలో 1, పార్వతీపురంలో 1, కర్నూలులో 4, నంద్యాలలో 1, అనంతపురంలో 2, కడపలో 1 చొప్పున సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని అమర్నాథ్ రెడ్డి తెలిపారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.30
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	140, 149,160
చికెన్ విత్ స్కిన్	268.00
చికెన్ స్కిన్ లెస్	278.00

పంట భూముల రీసర్వే లోపాలపై గ్రామసభలు

చుండూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలో పంట భూముల రీసర్వే పూర్తయిన భూముల కొలతల్లో అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదులను గ్రామ సభల్లో అందించాలని తహసీల్దార్ దేవిశెట్టి మల్లికార్జునరావు సోమవారం తెలిపారు. ఈనెల 22, 24, 26, 29 తేదీల్లో వరుసగా పెదగాదెలవర్రు, పెనుగుదురుపాడు, తొట్టెంపూడి, చుండూరు సచివాలయాల్లో నిర్వహిస్తామని అన్నారు.

సెలవుపై వెళ్లిన కలెక్టర్

బాపట్ల(ఆంధ్రజ్యోతి), అక్టోబరు 21: కలెక్టర్ వెంకటమురళి సోమవారం నుంచి వారం రోజుల పాటు సెలవుపై వెళ్లారు. వ్యక్తిగత పనుల నిమిత్తం ఆయన సెలవుపై వెళ్లగా, అప్పటి వరకు జేసీ ప్రఖర్‌జైన్ ఇన్‌చార్జి కలెక్టర్‌గా వ్యవహరించనున్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక జేసీ ప్రఖర్‌జైన్ సారథ్యంలోనే జరిగింది.

గ్రీవెన్స్‌కు ఆరు అర్జీలు



ఆర్డీవో రామలక్ష్మికి వినతిపత్రాన్ని అందిస్తున్న ఆదర్శవేదిక నాయకులు

రేపల్లె, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): ప్రజాసమస్యల పరిష్కార వేదిక (గీవెన్స్)కు ఆరు అర్జీలు వచ్చాయని, వాటిని త్వరితగతిన పరిష్కారిస్తామని ఆర్డీవో ఎన్ రామలక్ష్మి తెలిపారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆర్డీవో మాట్లాడుతూ వేమూరు మండలం జంపనిలో ఆక్రమణలు తొలగించాలని, భట్టిప్రోలు మండలం గొరికపూడి పంచాయతీలో స్థల ఆక్రమణపై, పెదలంక గ్రామంలోని శ్మశానవాటికు హద్దులు చూపించాలని, రేపల్లె మండలం ఉప్పూడిలో ఇళ్ల స్థలాల దారిని సర్వేచేసి హద్దులు వేయాలని, అధిక ధరలను తగ్గించాలని పలువురు అర్జీలను అందజేసినట్లు తెలిపారు. ఆయా సమస్యలను సంబంధిత అధికారులకు అందించి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని ఆమె తెలిపారు.

భూ రీసర్వే సమస్యలను తెలియజేయాలి

● తహసీల్దార్ నాంచారయ్య

నగరం, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): మండలంలో భూ రీసర్వే పూర్తయిన గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే గ్రామసభల్లో తమ దృష్టికి తీసుకురావాలని తహసీల్దార్ నాంచారయ్య రైతులకు సూచించారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం పెద్దవరం, 24వ తేది నగరం, 26న పమిడిమర్రు, 29న పూడివాడ గ్రామసచివాలయాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏవైనా భూ సమస్యలుంటే గ్రామసభల్లో లిఖిత పూర్వకంగా తెలియజేయాలని ఆయన రైతులను కోరారు.

ఒకేషనల్ స్కిల్స్ శిక్షణ సద్వినియోగించుకోవాలి : ఎంఈవో

బాపట్ల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్షరాస్యత, శిక్షణ, వృత్తివిద్య కోర్సులు అందిస్తున్నట్లు ఎంఈవో ఎస్ నిరంజన్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగించుకోవాలని ఆయన కోరారు. సోమవారం మండల విద్యావనరుల కేంద్రంలో శిక్షకులకు మెటీరియల్ పంపిణీ చేశారు. రెండునెలల శిక్షణ ఇచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తారన్నారు. రాష్ట్రంలో 5సెంటర్లలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. బాపట్లలో హాస్పిటాలిటీ, ఫుడ్ బేవరేజ్ సర్వీస్ శిక్షణ ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రథమ్‌కు చెందిన పి.జాన్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

బడికీ, గుడికీ దగ్గరగా ఉన్న వైన్‌షాపులు తొలగించాలి

భట్టిప్రోలు (కొల్లూరు), అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : గుడికీ, బడికీ దగ్గరగా ఉన్న వైన్‌షాపులను తొలగించాలని కోరుతూ తహసీల్దార్‌కు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మనోజ్‌కుమార్ వినతిపత్రం అందజేశారు. భట్టిప్రోలు తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ నిర్వహించారు. అనంతరం మనోజ్‌కుమార్ మాట్లాడుతూ, నూతన మద్యం పాలసీలో భాగంగా ప్రైవేట్ వ్యక్తులు ఈ నెల 16న ఏర్పాటు చేసిన వైన్‌షాపునకు వంద మీటర్ల లోపు బస్టాండ్, టీఎంరావు హైస్కూల్, ఆంజనేయస్వామి గుడి ప్రాంతాలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించారని ఆరోపించారు.

కౌలు రైతులకు శాపంగా బ్యాంకు నిబంధనలు

కొల్లూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : కౌలు రైతులకు వ్యవసాయ రుణాలు ఇచ్చే విషయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమలు చేస్తున్న నిబంధనలు తమకు శాపంగా మారాయని కౌలు రైతులు విమర్శించారు. స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందు సోమవారం వారు నిరసన వ్యక్తం చేశారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు టి.సురేష్ మాట్లాడుతూ, కౌలు గుర్తింపు కార్డులు ఉన్నా పంట రుణాల కోసం బ్యాంకులకు వెళితే సాకులు చెబుతున్నారని విమర్శించారు. ఖరీఫ్ సీజన్ ముగుస్తోంది, పంట రుణాలు ఇవ్వడం కుదరదని మేనేజర్ చెప్పడం శోచనీయమని, రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ నిబంధనలకు విరుద్ధంగా నిబంధనలు ఉన్నాయని, కౌలు రైతులకు పంట రుణాలు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

నేటి నుంచి ఆధార్ మొబైల్ క్యాంపులు

కర్లపాలెం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలో ఆధార్ మొబైల్ క్యాంపులు ఏర్పాటు చేస్తామని ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు తెలిపారు. 22, 23వ తేది కర్లపాలెం, యాజలి, గణపవరం గ్రామపంచాయతీలలో, 24వ తేదీ కర్లపాలెం, ఏట్రవారిపాలెం, దుండివారిపాలెం, చింతాయపాలెం పెద, గొల్లపాలెం, గ్రామ పంచాయతీలలో 25వ తేది నల్లమోతువారిపాలెం, పాతనందాయపాలెం, దమ్మనవారిపాలెం, బుద్దాం, పెదపులుగువారిపాలెం, సమ్మెటవారిపాలెం,పేరలి గ్రామపంచాయతీలలో క్యాంపులు నిర్వహిస్తారన్నారు.

ఇలాగైతే ఎలా..?

● పూర్తిగా దెబ్బతిన్న ఆర్అండ్‌బీ రోడ్డు

● 9 మైనర్ గ్రామాలకు ఆటోలు కూడా వెళ్లని తీరు



దెబ్బతిన్న వేమూరు-వరహాపురం రోడ్డు



చింతల చెరువు రోడ్డు దుస్థితి



పూర్తిగా దెబ్బతిన్న చంపాడు రోడ్డు

వేమూరు, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : వేమూరు మండలంలో 9 గ్రామాలకు వెళ్లాలంటే ద్విచక్ర వాహనం కానీ నడకతో మాత్రమే చేరుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మండలంలో 17 గ్రామాలకు గాను మూడు మేజర్ గ్రామాలు ఉండగా 14 మైనర్ గ్రామాలు ఉన్నాయి. వీటిలో 9 మైనర్ గ్రామాలకు వెళ్లడానికి ఆర్అండ్‌బీ శాఖలోని లింకు రోడ్లు పూర్తిగా దెబ్బతినడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వేమూరు నుంచి చావలి, పెరవలి, పెరవలిపాలెం గ్రామాలకు వెళ్లే రోడ్డు, తెనాలి- వేమూ రు ప్రధాన రహదారి నుంచి చంపాడు, బూతుమల్లి, వరహాపురం, అబ్బనగూడవల్లి, కుచ్చెళ్లపాడు, నుంచి కాకర్లమూడి చదలవాడ, వెల్లబాడు గ్రామాలకు వెళ్లే రోడ్డు మార్గాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మార్గాలు దెబ్బతినడం వల్ల ఆర్టీసీ బస్సులు నిలిపివేశారు. కొంతకాలం పాటు ఆటోలు సర్వీస్ ఉన్నప్పటికీ గుంతలు బాగా నడపటం వల్ల వాహనాలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. దీంతో ఆటో సర్వీసులు కూడా స్థంభించాయి. ఈ గ్రామాల నుంచి మండల కేంద్రానికి చేరుకోవాలని ఇతర గ్రామాలకు వెళ్లాలన్న అక్కడ ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారు. ఇలాగైతే ఎలా..? అని ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం రాకతో నిధులు మంజూరవుతాయని తమ గ్రామాలకు వెళ్లే మార్గాలు బాగుపడతాయని ఆశతో ఎదురు చూస్తున్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి గెలుపునకు కృషి చేయాలి

● ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): కృష్ణా - గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్నికకు పోటీ చేస్తున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. స్థానిక లక్ష్మీగణపతి కల్యాణ మండపంలో సోమవారం టీడీపీ వేమూరు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ ప్రజాసేవకుడిగా గుర్తింపు పొందిన ఆలపాటిని గెలిపిస్తే తెనాలి డెల్టా ప్రాంత ప్రజలకు బహుళ ప్రయోజనాలు చేకూరతాయని అన్నారు. అర్హులైన పట్టభద్రుల ఓటరు నమోదు విషయంలో టీడీపీ శ్రేణులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రతీ కార్యకర్త ఓటర్లను గుర్తించి దరఖాస్తు చేయించి, ఆలపాటి గెలుపు కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 26 నుంచి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం కానుందని, దీనిపైన దృష్టి పెట్టాలని అన్నారు. సమావేశంలో బాపట్ల పార్లమెంటరీ స్థాయి టీడీపీ అధికార ప్రతినిధి జె.విజయబాబు, టీడీపీ మండల అధ్యక్షుడు టి.సాయిబాబు, ఎం మురళీకృష్ణ, డాక్టర్ కె.మధుసూదనప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అధైర్యపడవద్దు.. అండగా ఉంటాం

● మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు మేరుగ నాగార్జున



ప్రమాణ స్వీకారోత్సవ సభలో మాట్లాడుతున్నమేరుగ నాగార్జున

బాపట్ల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ శ్రేణులు అధైర్యపడవద్దు అండ గా ఉంటామని మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు మేరుగ నాగార్జున అన్నా రు. పట్టణంలోని ఎంఎస్ఆర్ కల్యాణ మండపంలో పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నాగార్జున సోమవారం ప్రమాణ స్వీకారోత్సవం చేశారు. ఉమ్మడి గుంటూరు, ప్రకా శం జిల్లాల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి నివాసం దగ్గర నుంచి పార్టీ శ్రేణులు బైక్ ర్యాలీతో కల్యాణమండపానికి చేరుకొని నాగార్జునకు ఘనస్వాగతం పలికారు. గజమాలలతో సత్కరించారు. కార్యక్రమానికి కోన రఘుపతి అధ్యక్షత వహించగా మేరుగ మాట్లాడుతూ వైసీపీ శ్రేణులు తలెత్తుకొని తిరిగే పరిస్థితికి వస్తుందన్నారు. ఎక్కడ అన్యాయం జరిగిన జగన్‌సైన్యం వస్తుందని భరోసానిచ్చారు. ప్రతి గ్రామంలో తిరిగి ఏ ఒక్క కార్యకర్తకు అన్యాయం జరిగిన అండగా ఉండి పోరాటం చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వంలో వైసీపీశ్రేణులపై దాడలు పెరిగిపోయాయన్నారు. పోలీసులు కళ్ళుమూసుకొని వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రెడ్‌బుక్‌పాలన చేస్తూ వైసీపీ శ్రేణులను భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారన్నారు. చట్టాలు ఉన్నాయని చట్టప్రకారం చర్యలు తీసుకొని కార్యకర్తలకు అండగా ఉం టామన్నారు. జగన్‌నాయకత్వంలో నా బాధ్యత పెరిగిందని నాగార్జున పేర్కొన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల ఇన్‌చార్జిలను సమన్వయ పర్చుకుంటూ పనిచేస్తానన్నారు.

● ప్రమాణస్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉమ్మడి ప్రకాశం రీజనల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పనితీరు దారుణంగా ఉందని అన్నారు.

● వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, యాంకర్ శ్యామల మాట్లాడుతూ సనాతన ధర్మం అడ్డుపెట్టుకొని తప్పులు చేస్తున్నారన్నారు. మాయగాళ్ళంతా కూటమి లోనే ఉన్నారని విమర్శించారు. వైసీపీ కార్యకర్తలే పార్టీకి పునాదులు అన్నారు. జగన్ అడుగుజాడల్లో నడిచి పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, దర్శి ఎమ్మెల్యే బూచెపల్లి శివప్రసాదరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గాదె మధుసూధనరెడ్డి, చీరాల, రేపల్లె, వేమూరు, అద్దంకి ఇన్‌చార్జులు, ప్రకాశం జడ్పీ చైర్‌పర్సన్ కె.వెంకాయమ్మ, దూపాటి నాగరాజు, మాధవరావు, కనకారావు, బాపట్ల నాయకులు కాగిత సుధీర్‌బాబు, కోకి రాఘవరెడ్డి, జోగి రాజా, డి.సీతారామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్‌కు మేడ్ నాయకుల సన్మానం



ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్‌ను సన్మానిస్తున్నమేడ్ నాయకలు

బాపట్ల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : లోకసభప్యానల్ స్పీకర్‌గా ఎన్నికైన బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్‌ను మోడల్ అసోసియేషన్ ఆఫ్ దళిత ఎంప్లాయిస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి శేషగిరిరావు ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మురికిపూడి దేవపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత ఉద్యోగులపై అన్ని విషయాల్లో వివక్షత కొనసాగుతున్నదన్నారు. కావున దళిత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సహకారం అందించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎంపీ తెన్నేటి మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కార్యక్రమంలో మేడ్ నాయకులు జె.వినయ్‌కుమార్, రాజ్‌కిరణ్, సురేష్, నాగభూషణం, మదన్మోహన్, కొడాలి ఏడుకొండలు తదితరులు ఉన్నారు.

సూర్యలంకతీరంలో అమరవీరులకు నివాళి



సూర్యలంక తీరంలో అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న మెరైన్ సీఐ లక్ష్మారెడ్డి, సిబ్బంది

బాపట్ల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం సూర్యలంక సముద్రతీరంలో మెరైన్ సీఐ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అమరవీరులకు నివాళి అర్పించి వారి సేవలను కొనియాడారు. అమరవీరుల త్యాగాలు మరువలేవన్నారు. అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

● పిట్లవానిపాలెం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చందోలు పోలీసుస్టేషన్ నందు పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చందోలు ఎస్ఐ ఆర్ స్వామి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో కలిసి పోలీసు అమర వీరులకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో చందోలు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దోమలకు నిలయాలుగా లోతట్టు ప్రాంతాలు

● రోగాల బారిన పడతామంటున్న ప్రజలు

● మురుగునీటి పక్కనే మధ్యాహ్నభోజనం



అనంతవరం పాఠశాలలో నిలిచిన వర్షపు నీరు

కొల్లూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని అనంతవరంలో ఇటీవల కురిసిన వర్షాలకు ఆ గ్రామంలోని లోతట్టు ప్రాంతాల్లో చేరిన వర్షపునీరు బయటకు వెళ్లే మార్గం లేక దోమలకు నిలయాలుగా మారాయని సీపీఎం కార్యదర్శి బొనిగల సుబ్బారావు అన్నారు. అనంతవరంలో సోమవారం పర్యటించిన ఆయన మాట్లాడుతూ, ఎస్సీ కాలనీలోని పాఠశాల ప్రాంగణంలోనూ నిల్వఉన్న వర్షపు నీరు కారణంగా అపరిశుభ్ర వాతావరణం నెలకొందని అన్నారు. మురుగునీటి పక్కనే కూర్చుని విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తున్నారని చెప్పారు. పంచాయతి, మండల అధికారులు స్పందించి మురుగు నీటిని బయటకు పంపే మార్గం చూడాలని, బ్లీచింగ్ చల్లించాలని, దోమల వృద్ధిని అరికట్టాలని కోరారు.

ముగిసిన నందిగం సురేశ్ పోలీసు కస్టడీ

మంగళగిరి సిటీ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేశ్ పోలీసు కస్టడీ సోమవారంతో ముగిసింది. తుళ్లూరు మండలంలో మహిళ హత్య కేసుకు సంబంధించి రిమాండ్ ఖైదీగా ఉన్న సురేశ్‌ను రెండు రోజులపాటు పోలీసు కస్టడీకి అనుమతిస్తూ మంగళగిరి కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. కోర్టు అనుమతితో తుళ్లూరు పోలీసులు నందిగం సురేశ్‌ను రెండు రోజులపాటు విచారించారు. సోమవారం కస్టడీ సమయం ముగియడంతో మంగళగిరి కోర్టులో హాజరు పరిచారు. మరో రెండు వారాలపాటు జ్యుడీషియల్ రిమాండ్‌ను పొడిగిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది. గతంలో నందిగం కోర్టుకు హాజరైనప్పుడు ఆయన తన అనుచరులతో సెల్ఫీలు దిగుతూ ఫోజులిచ్చారు. దీంతో పోలీసులు పటిష్ట బందోబస్తు నడుమ సోమవారం కోర్టులో హాజరుపర్చారు.

పేదల ఇళ్లు తొలగించొద్దు

● తహసీల్దారుకి సీపీఎం నేతల వినతి

రేపల్లె, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బేతపూడిలో ఆర్అండ్‌బీ రోరహదారి పక్కన 40 ఏళ్లుగా నివాసం ఉంటున్న పేదల ఇళ్లను తొలగించవద్దని సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సీహెచ్ మణిలాల్ అధికారులను కోరారు. ఈమేరకు సోమవారం తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావుకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మణిలాల్ మాట్లాడుతూ రహదారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా నివాసముంటున్న పేదల ఇళ్లను తొలగించాలని అధికారులు ఒత్తిడి చేయటం తగదన్నారు. కూలీ పనులు చేసుకొని జీవనం సాగించే ఆ పేదలను తక్షణమే వారి నివాస గృహాలను ఖాళీచేయాలని రెవెన్యూ, పంచాయతీ అధికారులు ఒత్తిడి చేస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని, ఈ ప్రయత్నాన్ని విరమించుకోవాలని ఆయన తహసీల్దారుని కోరారు. కార్యక్రమంలో బాధితులు జీ ప్రకాష్, సీహెచ్ చంద్రలీల, ఎం నాగేశ్వరరావు, యశ్వంత్‌కుమార్, సీపీఎం నేతలు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీల తొలగింపుపై ఆగ్రహం

బాపట్ల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా మాజీ మంత్రి మేరుగ నాగార్జున ప్రమాణస్వీకారం సందర్భంగా జీబీసీ రోడ్డులో డివైడర్‌లపై పెద్దఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం ప్రమాణ స్వీకారానికి ముందుగానే ఫ్లెక్సీలు మొత్తం మున్సిపల్ అధికారులు తొలగించారు. ప్రమాణ స్వీకారం అయ్యే వరకు ఉంచాలని వైసీపీ నాయకులు కోరినా అధికారుల ఆదేశాల మేరకు తొలిగిస్తున్నామని సిబ్బంది తెలిపారు. దీంతో వైసీపీ శ్రేణులు అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మేరుగ నాగార్జున మాట్లాడుతూ ఫ్లెక్సీలు తొలిగించటం సరికాదన్నారు. చట్టప్రకారం దీనిపై చర్యలు తీసుకుంటామన్నారు. కాగా ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డిని వివరణ కోరగా అనుమతి లేకుండా ఫ్లెక్సీలు పెట్టారని నిబంధనల ప్రకారం వాటిని తొలిగించామన్నారు.

పెదగొల్లపాలెంలో ఘర్షణ

బాధితులకు వైసీపీ నాయకుల పరామర్శ

బాపట్ల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెం మండలం పెదగొల్లపాలెం గ్రామంలో ఆదివారం రాత్రి ఘర్షణ జరిగింది. బాధితులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నర్రా నాగేంద్రబాబు, సునీల్ బైక్‌పై వివాహ వేడుకల్లో పాల్గొని వస్తుండగా రోడ్డుపై పమిడి శ్రీనవాసరావు, గోపి, హనుమంత్ మరికొందరు కలిసి మాట్లాడుకుంటున్నారు. అడ్డుతప్పుకోమని బైక్ హారన్ వేయగా వారు తప్పుకోలేదు. మరలా హారన్‌వేయగా తప్పుకునేదాక ఆగవా అంటూ కొట్టి గాయపరిచారు. నాగేంద్రబాబును కారులో ఎక్కించుకొని తీసుకెళుతుండగా కుటుంబ సభ్యులు తెలుసుకొని బైక్‌లతో వెంబండించారు. దీంతో నాగేంద్రబాబును పోలీసుస్టేషన్ దగ్గర వదిలేశారు. పోలీసులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నాగేంద్రబాబును వైసీపీ జిల్లా అధ్యక్షుడు మేరుగ నాగార్జున, మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి, రాష్ట్ర కార్యదర్శి గాదె మధుసూధనరెడ్డి తదితరులు సోమవారం ఆస్పత్రిలో పరామర్శించి అండ గా ఉంటామని హామినిచ్చారు ఈ విషయమై కర్లపాలెం ఎస్ఐ రవీంద్ర మాట్లాడుతూ నాగేంద్రబాబు ఫిర్యాదు మేరకు పమిడి శ్రీనివాసరావు, గోపి, హనుమంత్‌తోపాటు మరి కొందరిపై కేసు నమోదు చేశామని, పమిడి శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు నర్రా నాగేంద్రబాబు, సునీల్ మరికొందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రైతుబజారు ప్రారంభానికి చర్యలు

బాపట్ల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : రైతుబజారును మోక్షం ఎప్పటికో అంటూ ఆంధ్రజ్యోతిలో వెలువడిన కథనానికి ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి, మార్కెటింగ్‌శాఖ ఏడీ కె.రమేష్ స్పందించారు. రైతుబజారును మంగళవారం ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. మార్కెట్‌లోని దుకాణాలను రైతులు, పొదుపు సంఘాల మహిళలకు కేటాయిస్తామని ప్రకటించారు. 2019వ సంవత్సరంలో మార్కెటింగ్ శాఖ నిధులతో సన్న, చిన్నకారు రైతుల కోసం 56షాపులు నిర్మించారు. ఆతర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దీనిని ప్రారంభించకుండానే వదిలేశారు. ఫలితంగా పాడుపెట్టి న ఈ దుకాణాలు గురించి ఆంధ్రజ్యోతిలో కథనం వెలువడటంతో స్పందించిన అధికారులు సోమవారం మార్కెట్‌ను పరిశీలించి ప్రారంభించడానికి సిద్ధం చేశారు.



బాధిత కుటుంబాలకు ఎల్‌వోసీ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ

బాధితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

● ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఖరీదైన వైద్యసేవలు ఉచితంగా అందుకోలేని పేదకుటుంబాలవారికి ముఖ్యమంత్రి సహాయనిధి అండగా ఉంటుందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాల్లో అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు సోమవారం ఎల్‌వోసీ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. పిట్టలవానిపాలెం మండలం మంతెనవారిపాలెం గ్రామానికి చెందిన మంతెన లక్ష్మీప్రసన్నకు రూ.8లక్షలు, కర్లపాలెం మండలం యాజలికి చెందిన తాండ్ర సాయి శ్రీరామకృష్ణకు రూ.2,42,109లు, పేరలికి చెందిన వినుకుల మురళీకృష్ణారెడ్డికి రూ.1,75,178, నల్లమోతువారిపాలెంకు చెందిన గ్రంధి వెంకటరమణకు రూ.37,378, బాపట్ల మండలం ఈస్ట్‌బాపట్లకు చెందిన జంపని శివప్రసాద్‌కు రూ.40వేలు, బాపట్ల పట్టణం వివేకానందకాలనీకి చెందిన దుడ్డు రమేష్‌కు రూ.20వేలు కలిపి మొత్తం రూ.13,14,645లకు సంబంధించిన ఎల్‌వోసీలను వారికి అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చేయూతనందించిన ఎమ్మెల్యే నరేంద్రవర్మకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

మురుగునీటి శుద్ధీకరణ కర్మాగారానికి స్థల పరిశీలన

బాపట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో మురుగునీటి శుద్ధీకరణ కర్మాగారంనకు అవసరమైన స్థలాన్ని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ కమిషనర్ జి.రఘునాథరెడ్డి సిబ్బందితో కలిసి సోమవారం పరిశీలించారు. జమ్ములపాలెం రోడ్డులోని డంపింగ్‌యార్డు వద్ద అనువైన ప్రదేశాన్ని పరిశీలించారు. శారదాపురి కాలనీ నుంచి డంపింగ్‌యార్డు వరకు ఉన్న శ్యాంప్‌డ్రైన్ లేని నీటిని శుద్ధి చేసేందుకు ప్రతిపాదనలు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ కృష్ణారెడ్డి, శానిటరి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

● జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్

● గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు వేగవంతం చేయాలి



అర్జీలు స్వీకరిస్తున్న జేసీ ప్రఖర్‌జైన్ తదితరులు

బాపట్ల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమం సోమవారం కలెక్టరేట్‌లో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు అర్జీలు అందజేసి సమస్యలను జేసీకి వివరించారు. తన పరిధిలోని వాటికి అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపించిన జాయింట్ కలెక్టర్ మిగిలిన ఫిర్యాదులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. నమోదైన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు నిబద్ధతతో పని చేయాలని సూచించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో గ్రాడ్యుయేట్ ఎన్నికలు ఉన్నందున ఓటర్ల నమోదు ప్రక్రియ వేగంగా చేపట్టాలన్నారు. అనంతరం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో డీఆర్వో సీహెచ్ సత్తిబాబు, ఆర్డీవో పి.గ్లోరియా, డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీకుమారి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించం

● ఎస్పీ తుషార్ డూడి



సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎస్పీ తుషార్

బాపట్ల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని ఎస్పీ తుషార్‌డూడి అధికారులను హెచ్చరించారు. పోలీసు జిల్లా కార్యాలయంలో సోమవారం ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు వారి సమస్యలను స్వయంగా ఎస్పీకి వివరించి అర్జీలు అందజేశారు. అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి చట్టపరిధిలో విచారించి త్వరగా అర్జీలను పరిష్కరించాలన్నారు. భూవివాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు వంటి పలు సమస్యలపై 39 మంది ఫిర్యాదుదారులు వారి సమస్యలను విన్నవించారు. మహిళా సంబంధిత ఫిర్యాదులపై పోలీసు అధికారులు వేగంగా స్పందించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పోలీసుస్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో చీరాల డీఎస్పీ పి.జగదీష్‌నాయక్, సీఐ య.శ్రీనివాసులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

156 మినీ గోకులాలు మంజూరు

● రైతులకు మంజూరు పత్రాల అందజేత



మినీ గోకులాలు మంజూరైన రైతులకు పత్రాలను అందిస్తున్న అనగాని శివప్రసాద్, ఏడీ

రేపల్లె, అక్టోబరు21(ఆంధ్రజ్యోతి): పాడి రైతులకు 156 మినీ గోకులాలు మంజూరైనట్లు పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ బెల్లంకొండ నాంచారయ్య తెలిపారు. సోమవారం స్థానిక మార్కెట్‌యార్డు ఆవరణలో మినీ గోకులాల లబ్ధిదారులైన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నాంచారయ్య మాట్లాడుతూ మంత్రి అనగాని సత్యప్రసాద్ సహకారంతో రేపల్లె, నగరం, నిజాంపట్నం మండలాల్లోని పాడి రైతులకు 156 మినీ గోకులాలు మంజూరయ్యాయని, చెరుకుపల్లి మండలంలో మరొక 50 మంజూరు కానున్నాయని తెలిపారు. పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు. అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ నిబంధనలకు అనుగుణంగానే గోకులాల షెడ్డులను నిర్మించుకోవాలని సూచించారు. అనంతరం పాడి రైతులకు గోకులాల షెడ్డు మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ హేమప్రియ, డాక్టర్ కరిముల్లా, ఏపీవోలు పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి

● అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆఫీసర్ శివప్రసాద్

బాపట్లరూరల్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆఫీసర్ శివప్రసాద్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ఎన్‌సీపీసీఆర్ వారి ఆదేశాల మేరకు అక్టోబరు 20వ తేదీ నుంచి నవంబరు 20వ తేదీ వరకు బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించబోతున్నామని, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనే ప్రధానధ్యేయంగా ఈ ప్రత్యేక దాడులు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సాయిజ్యోతి, రామకృష్ణ, సిఫార్డ్ స్వచ్ఛంద సేవాసంస్థ బాపట్ల డైరెక్టర్ రవిప్రదీప్, యాక్సెస్ జస్టిస్ డిస్ట్రిక్ కోఆర్డినేటర్ బడుగు కిషోర్, అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

యోగాసన ఛాంపియన్‌షిప్ పోటీలు జయప్రదం చేయాలి

● రాష్ట్ర అసోసియేషన్ చైర్మన్ కళ్ళం హరినాథరెడ్డి

బాపట్ల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాలలో యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్‌వారు ఈ నెల 26, 27 తేదీల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర యోగా అసోసియేషన్ చైర్మన్ కళ్లం హరినాథరెడ్డి తెలిపారు. ఈ విషయమై సోమవారం అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడుతూ 8 నుంచి 60 సంవత్సరాలు పైబడిన వారు వివిధ గ్రూపుల్లో పాల్గొనవచ్చునని వివరించారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి అల్లాడి రవికుమార్, డాక్టర్ బి.శరత్‌బోస్, సిద్ధార్థ మహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అల

ద్వారకాపురిలో..



ద్వారకాపురిలోని శిథిల దేవాలయం



చేనేత వస్త్రాలకు రంగులు వేసే ప్రాచీన అద్దకపు యూనిట్



బుగ్గవాగు రిజర్వాయర్ ముంపునకు గురై శిథిలావస్థకు చేరిన పురాతన బుగ్గమల్లేశ్వరస్వామి ఆలయం

- కనుమరుగైన ప్రాచీన నగరం
- ఎనిమిది శతాబ్దాల క్రితం పట్టణ విధ్వంసం
- నేటికీ పురావస్తుశాఖ దృష్టికి రాని వైనం

ఆ నగరం పేరు ద్వారకాపురి.. 12వ శతాబ్దంలో దాని వైభవం అంతా ఇంతా కాదు.. ఒకవైపు సిరి సంపదలతో తుల తూగుతుండగా.. మరోవైపు సంగీత, సాహిత్య శిల్పకళలకు కాణాచిగా నిలిచిందని తమ పూర్వీకులు చెప్పేవారని స్థానికులు చెబుతున్నారు. అయితే రాచరిక వ్యవస్థలో స్వర్ణయుగం చవిచూసిన ఆ పట్టణం రాత్రికి రాత్రే నేలమట్టమైంది.. పట్టణ ప్రజలంతా తెల్లారేసరికి నిర్జీవుల య్యారు.. ఎక్కడ చూసినా శవాల గుట్టలే.. బతికి బట్టకట్టిన వారు చెట్టుకొకరు.. పుట్టకొకరు.. ఈ ఘోర విపత్తుకు కారణం అర్ధరాత్రి శత్రుమూకల దాడో.. భూకంప ప్రళయమో.. కబలించిన కలరా మహమ్మారో తెలీదు.. కారణం ఏదైతేనేం నాగరికతతో విలసిల్లిన ఈ పట్టణం ఒక్క రాత్రిలోనే కాలగర్భంలో కలిసి చరిత్ర నుంచి అదృశ్యమైందని అక్కడి పెద్దలు కథలు కథలుగా చెబుతారు. దుర్గి మండలం ధర్మవరం పరిధిలో శిథిలావస్థలో దర్శనమిస్తూ నాటి చారిత్రక ఆనవాళ్లను ఇంకా దాచుకున్న ద్వారకాపురి వృత్తాంతం తెలుసుకోవాలంటే అక్కడకు వెళ్లాల్సిందే..

మాచర్లటౌన్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): దుర్గి మండలం ధర్మవరం గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో ద్వారకాపురి పట్టణం సుమారు వంద ఎకరాల్లో విస్తరించి ఉంది. ఇందులో సగభాగం బుగ్గవాగు రిజర్వాయర్‌లో మునిగిపోగా, మిగిలిన సగభాగం వ్యవసాయ భూమిగా మారింది. వ్యవసాయ భూమిలో ఎక్కడ చూసినా పగిలిపోయిన కుండ పెంకులు, గాజుముక్కలు కనిపిస్తుంటాయి. అంగుళానికి ఈ కుండపెంకులు విస్తరించి కనిపిస్తున్నాయి. రైతులు దుక్కి దున్నుతున్నప్పుడు మట్టికుండలు, పిడతలు పైకి రావడం సర్వసాధారణం. పొలం గట్లపై పలు దేవతామూర్తుల విగ్రహాలు పడి దర్శనమిస్తాయి. వీటిలో నాగదేవత, వినాయకుడు, గజలక్ష్మి, ఏనుగును అధిరోహించిన వీరవనిత తదితర విగ్రహాలు ఉన్నాయి. చేనేత వస్త్రాలకు రంగులు తయారుచేసే ఒక యూనిట్ ఈనాటికీ శిథిలావస్థలో అక్కడ దర్శనమిస్తుంది. ఈ ప్రాంతంలో కొంతభాగాన్ని నాగులకట్ట, మరికొంత భాగాన్ని కుమ్మరిగుట్ట అని పిలుస్తుంటారు. ఈ భూములను సాగు చేస్తున్న రైతులకు తరచూ బంగారు నాణాలు, ఆభరణాలు ఇప్పటికీ లభిస్తున్నాయి. ఇక్కడ నాలుగు శిథిలయాలు కూడా ఉన్నాయి. ఈ ఊరికి పక్కన నిరంతరం నీరు ప్రవహించే బుగ్గవాగు ఉండగా, వాగుకు ఆవలవైపు బుగ్గమల్లేశ్వరస్వామి ఆలయం ఉంది. ఈ ఆలయం మెట్లకు దిగువభాగాన పాతాళగంగా నిరంతరం భూమిపైకి పొంగుతూ ఉంటుంది. ఆ నీరు ఆనాటి ద్వారకాపురి పట్టణ వాసుల సాగు, తాగునీటి అవసరాలను తీర్చేది. 1964లో నిర్మించిన బుగ్గవాగు రిజర్వాయర్ వల్ల బుగ్గమల్లేశ్వరస్వామి ఆలయంతో పాటు భూమిపైకి ఉబికి వచ్చే పాతళగంగ కూడా మునిగి ఉనికి కోల్పోయ్యాయి.



ప్రతి అంగుళానికి దర్శనమిచ్చే కుండపెంకులు





పొలం గట్లపై దీనావస్థలో ఉన్న శిలా విగ్రహాలు

ద్వారకాపురి విధ్వంసం ఇలా జరిగిందట..

శిథిల ఆలయం ముందు కనిపిస్తున్న శిలాశాసనంలో ఓరుగల్లు రాజుల ప్రసక్తి ఉంది. దీన్ని బట్టి 12వ శతాబ్దంలో ఈ పట్టణం విలసిల్లినట్లు ఊహించవచ్చు. వైభవ ప్రాభవాన్ని అనుభవించిన ఆ పట్టణం ఎందుకు శిథిలస్థితికి చేరిందో ఇప్పటికీ అర్థం కాదు. ఆనాటి ముస్లిం రాజుల దండయాత్ర వల్లనో.. లేక ప్రకృతి వైపరీత్యాల కారణంగానో ద్వారకాపురి విధ్వంసానికి గురై ఉండవచ్చు. అయితే స్థానికులు మరో కథనం చెబుతుంటారు. శ్రీశైలం అడవుల్లో నివసించే చెంచు తెగల దాడి వల్లనే ఈ పట్టణం ధ్వంసమైందని ఈప్రాంత వాసులు విశ్వసిస్తున్నారు. వారి కథనం ప్రకారం.. చెంచు తెగకు చెందిన ఓ మహిళ తేనె అమ్మడానికి తన కుక్కతో ఈ పట్టణానికి వచ్చింది. ఓ ఇంట్లో తేనె విక్రయిస్తుండగా ఆ తిరుగుతున్న పిల్లిని చూసి ఆ కుక్క దానిపై దాడి చేసి చంపింది. ఈ విషయమై ఆ చెంచు మహిళకు, ఆ కుటుంబసభ్యులకు ఘర్షణ జరిగి చివరకు ఆ తేనే అమ్ముకునే మహిళ హత్యకు దారితీసింది. ఆమె హత్య విషయం తెలుసుకున్న చెంచులు ప్రతీకార జ్వాల రగిలించింది. రాత్రికి రాత్రే ద్వారకాపురి పట్టణంపై దాడి చేసి మగవారి గొంతుకులు కోశారని, ఈ దాడితో పట్టణం శవాల గుట్టలతో శ్మశానంగా మారిందని. మగ దిక్కు కోల్పోయిన మహిళలంతా పట్టణం వీడిపోగా, తప్పించుకున్న మగవారు కొన్నాళ్లకు తిరిగివచ్చారు. వారిలో కొందరు ధర్మవరంలో అంతర్భాగంగా ఉన్న దారివేముల గ్రామాన్ని ఏర్పరుచుకోగా, కొందరు దుర్గి ప్రాంతానికి వచ్చి నేటి దుర్గి గ్రామాన్ని నిర్మించుకున్నారు.

పురావస్తు శాఖ దృష్టికి రాని నాటి ద్వారకాపురి చరిత్ర

చరిత్ర నుంచి అదృశ్యమైన నాటి ద్వారకాపురి చరిత్ర నేటికీ పురావస్తు శాఖ దృష్టికి రాలేదు. అపురూప శిల్పసంపద, శిలాశాసనాలు, చారిత్రక అవశేషాలకు నిలయమైన ద్వారకాపురి ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి నిలువటద్దంలా నిలిచి ఉంది

ఘనంగా కశ్మీర్ యువ సమ్మేళనం

పెదకాకాని, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో భారత ప్రభుత్వము, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, గుంటూరు నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నేటి నుంచి 6 రోజుల పా టు జరిగే 4వ కశ్మీర్ యూత్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమం డాక్టర్ వేణుగోపాలరెడ్డి సెమినార్ హాల్‌లో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో కశ్మీర్‌లోని ఆరు జిల్లాలైన పుల్వామా, బుద్గామ్, శ్రీనగర్, కుప్వారా, బారాముల్లా, అనంతనాగ్ నుంచి మొత్తం 132 మంది యువతి, యువకులు హాజరయ్యారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంచాలకులు అంశుమాన్ ప్రసాద్ దాస్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన నెహ్రూ యువకేంద్రాల్లో గత మూడేళ్లుగా జరుగుతుందన్నారు. కశ్మీర్ యువ సమ్మేళనం కార్యక్రమం నెహ్రూ యువ కేంద్ర సంఘటన్, కశ్మీర్ యువకులలో జాతీయ ఐక్యత, సమగ్రతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తుందన్నారు. అలాగే కశ్మీర్ యువతకు ఇక్కడి సంస్కృతి, సంప్రదా యాలు, ఆచార వ్యవహారాలు, ఆహారపు అల వాట్లు సహా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు యువ సమ్మేళనంలో వివరిస్తారని అన్నారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. గంగాధరరావు మాట్లాడుతూ దేశంలో యువ త ఎక్కువగా ఉన్నారని, జాతీయ ఐక్యత, సమ గ్రత, శాంతి ప్రతిపాదకులుగా వ్యవహరించేలా అవగాహన కల్పించడం, అలాగే దేశంలోని సాంస్కృతిక, పారిశ్రామిక, చారిత్రక, పర్యాటక విద్యా పరమైన ప్రముఖ ప్రదేశాలను సందర్శిం చేందుకు అవకాశం యువ సమ్మేళనం వలన కలుగుతుం దని తెలిపారు. గుంటూరు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కిరణ్మయి దేవిరెడ్డి మాట్లా డుతూ వివిధ అంశాలపై రెండు రోజుల క్షేత్రస్థాయి సందర్శన ఉందనీ, ప్రతి శాఖ సహ కారంతో నిర్వహిస్తున్నామని అన్నారు. యూని వర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ కె.రత్న షీలామణి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహచలం, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ దివ్యతేజో మూర్తి, ఓఎస్ డీ ప్రొఫెసర్ ఆర్‌వీఎస్ఎస్ఎన్ రవి కుమార్, డీఆర్‌డీవో ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.వి.విజయలక్ష్మి, నెహ్రూ యువ కేంద్ర వైజాగ్ జిల్లా యువ అధికారి జి.మహేశ్వరరావు గౌరవ అతిథులుగా హా జరై ప్రసంగించారు. కార్యక్రమంలో కశ్మీర్ యువత సాంస్కృతిక ప్రదర్శనతో సందడి చేశారు.





జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వర్సిటీ వీసీ ఆచార్య కె.గంగాధరరావు

సీఎం రిలీఫ్ ఫండ్‌కు ఏఎన్‌యూ భారీ విరాళం

◆ ఉద్యోగుల వితరణపై చంద్రబాబు అభినందన



సీఎం చంద్రబాబుకు విరాళాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర, వర్సిటీ వీసీ ఆచార్య కే గంగాధరరావు, అధికారులు

పెదకాకాని, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): సీఎం రిలీఫ్ ఫండ్‌కు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం(ఏఎన్‌యూ) ఉద్యోగులు భారీ విరాళం రూ.18,22,106ను సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసి అందజేశారు. పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.గంగాధరరావు, రెక్టార్ ఆచార్య కె.రత్న షీలామణి, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహా చలం, వర్సిటీ అధికారులు సీఎంను కలిశారు. ఉద్యోగులు అందించిన విరాళంపై సంతోషం వ్యక్తం చేసిన సీఎం, ఉద్యోగులను అభినందించారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం ఉద్యోగుల ప్రథమ కర్తవ్యంగా భావించి సహకారం అందించడం హర్ష ణీయమని అన్నారు. నాగార్జున విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకు వెళ్లేలా ప్రణాళికలు రూపొందించాలని వర్సిటీ అధికారులకు సూచించారు. వర్సిటీ అభి వృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తనవంతు సహకారం అందిస్తుందని అన్నారు. అనంతరం వీసీ మాట్లాడుతూ విజయవాడలో సంభవించిన వరదల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేకమైన చర్యలు అభినందనీయమని ప్రశంసించారు. ఆచార్య వి. రవికుమార్, ఆచార్య ఎం.సుబ్బారావు, ఆచార్య జి.రత్నాకర్, డాక్టర్ జి.అనిత, డాక్టర్ ఎ వి వి ఎస్ స్వామీ, డాక్టర్ గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కోల్డ్‌స్టోరేజ్ బాధిత మిర్చి రైతులకు న్యాయం

- కేంద్ర మంత్రి పెమ్మసాని చొరవపై రైతుల హర్షం

గుంటూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): గుంటూరు నగర శివారులోని నల్లపాడు రోడ్డులోని రాఘవేంద్ర, తియ్యగూర కోల్డ్‌స్టోరేజ్‌లలో రైతులు కమీషన్ వ్యాపారి ద్వారా వాటిల్లో నిల్వ ఉంచడం, ఆయా కోల్డ్ స్టోరేజ్‌లను అనధికారికంగా సబ్‌లీజుకు తీసుకున్న వ్యక్తి, రైతుల మిర్చిని వారికి తెలియకుండానే విక్రయించడం, నకిలీ బాండ్లు సృష్టించి బ్యాంకుల్లో పెట్టి రుణాలు కూడా తీసుకున్న విషయం గత 20 రోజుల క్రితం వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. మొత్తం 32 మంది రైతులకు రూ. 1.60 కోట్లు చెల్లించాల్సి రావడంతో కమీషన్ వ్యాపారి, కోల్డ్‌స్టోరేజ్ యజమాని వద్ద వసూలు చేయించారు. రైతుల మిర్చికి క్వింటాల్‌కు రూ. 13 వేల చొప్పున లెక్క కట్టి సోమవారం నగదు విడుదల చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్ర మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ పేదలు, రైతుల బల హీనతలను అడ్డు పెట్టుకొని మోసం చేస్తే వాళ్ల ఎంతటి వారైనా వదిలిపెట్టబోమన్నారు. రైతుల్లో కొందరు ఒక వ్యాపారి వద్ద నగదు తీసుకొని సరుకుని వేరొక వ్యాపారికి విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, ఈ విషయంలో రైతులు కూడా ధర్మబద్ధంగా ఉండాలని సూచించారు. సమావేశంలో ఎమ్మెల్యే రామాంజనేయులు, కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ సతీష్‌కుమార్, మార్కెటింగ్ ఏడీ రాజబాబు, మిర్చియార్డు సెక్రెటరీ ఐ వెంకటేశ్వరరెడ్డి, జనసేన నేత గాదె వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. దాదాపు రూ. 1.60 కోట్లను చెక్కుల రూపంలో అందజేయించడంతో గుంటూరు, పల్నాడు, కర్నూలు, ప్రకాశం జిల్లాల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో కోల్డ్‌స్టోరేజ్ బాధిత రైతుల సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి పెమ్మసాని

సమస్యలపై ఆశా వర్కర్ల మెరుపు ధర్నా

- ఏపీఐఐసీ భవనం వద్ద బైఠాయించి నిరసన

మంగళగిరి సిటీ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్లు సోమవారం మంగళగిరిలో మెరుపు ధర్నా నిర్వహించారు. తొలుత చినకాకాని ఎన్నారై ఆసుపత్రి వద్ద నుంచి భారీ ప్రదర్శన నిర్వహించారు. మంగళగిరి ఆటోనగర్‌లోని ఏపీఐఐసీ భవనం వద్దకు చేరుకుని ధర్నా చేశారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అదనపు డైరెక్టర్ అనిల్‌కుమార్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లడంలో ఆశా వర్కర్లు ముఖ్యభూమిక పోషిస్తున్నారని చెప్పారు. ఆశా వర్కర్లు చేస్తున్న కృషికి ఫలితం లేకుండా రాష్ట్ర ప్రభుత్వాలు వారి పట్ల తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయని విమర్శించారు. కోవిడ్ సమయంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.6 వేలు కూడా నేటికీ ఇవ్వలేదన్నారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, రాజకీయ నేతలు, అధికారుల వేధింపులు మానుకోవాలని, అనుభవం కలిగిన ఆశా వర్కర్లకు తగిన శిక్షణ ఇచ్చి ఏఎన్ఎంలుగా ప్రమోషన్లు ఇవ్వాలని, రోజుకు 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని, మెడికల్ ఉద్యోగులకు వర్తించే అన్ని సదుపాయాలను కల్పించాలని, డీఎంహెచ్‌వో సంతకంతో కూడిన గుర్తింపు కార్డులను జారీ చేయాలని, రూ.పది లక్షల గ్రూపు ఇన్సూరెన్స్ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.సుభాషిణి, ప్రధాన కార్యదర్శి ఎల్.శాంతి, రాష్ట్ర ఇన్‌చార్జి ఎస్.వెంకట సుబ్బయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్రనాథ్, ఎస్.వెంకటేశ్వరరావు, గోపాల్, అమ్ములు, నాగమణి, చంద్రశేఖర్, చందా మైర్ తదితరులు పాల్గొన్నారు.



ఏపీఐఐసీ భవనం వద్ద బైఠాయించి నిరసన చేస్తున్న ఆశా వర్కర్లు

సాగు నీటి సంఘాల.. ఎన్నికల నగారా

(5వ పేజీ తరువాయి)

274 సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు జలవనరుల శాఖ ఏర్పాట్లు చేస్తోంది. 274లో 55 సంఘాలు మైనర్ ఇరిగేషన్ శాఖ పరిధిలో ఉన్నాయి. ఈ సారి కౌలు రైతులకు ఓటు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సాగు నీటి సంఘాలకు ఆ తదుపరి డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, ఆ తర్వాత ప్రాజెక్టు కమిటీ ఎన్నిక జరగనుంది. ఈ ప్రక్రియ అంతా 40 రోజుల్లో పూర్తికానుంది. ఎన్నికల ప్రక్రియను జలవనరుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా ఇందులో రెవెన్యూ శాఖ కీలక పాత్ర పోషిస్తోంది. 21న ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం 40 రోజుల్లో ముగియ నుంది. ఈసారి కౌలు రైతులకు ఓటు హక్కును కల్పిస్తున్నారు. నీటి సంఘాల పరిధిలో టీసీలను 31న ప్రకటించను న్నారు. వీటిపై అభ్యంతరాలను 1 నుంచి స్వీకరిస్తారు. 3న టీసీల తుది జాబితాను విడుదల చేస్తారు. 3న డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, ప్రాజెక్టు కమిటీ నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నారు. 6న భూ యజమానుల జాబితా(ఓటర్ల)ను రూపొందించే ప్రక్రియ ప్రారంభమై 10న ముగుస్తుంది. 11, 12 తేదీల్లో ఓటర్ల జాబితాలపై అభ్యంతరాల స్వీకరణ, 13నఅభ్యంతరాల పరిష్కా రం, ఓటర్ల తుది జాబితాలను ప్రకటిస్తారు. 20న నీటి వినియోగదారుల సంఘాలు (డబ్ల్యూ యూఏ) నోటిఫికేషన్‌ను విడుదల చేస్తారు. 21న డబ్ల్యూయూఏలకు ఎన్నికలు నిర్వహిస్తారు. 21 నుంచి 23 తేదీలలోపే సంఘాల సభ్యులు, అధ్యక్షు డు, ఉపాధ్యక్షుడి ఎన్నికలను పూర్తి చేస్తారు. 24 నుంచి 26 తేదీలలో నీటి పంపిణీ సంఘాలు (డీసీ)లు, 27 నుంచి 29 తేదీల మధ్య ప్రాజెక్టు కమిటీ(పీసీ) కార్యవర్గ ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంది.

తొమ్మిదేళ్ల తర్వాత ఎన్నికలు.. రైతుల్లో సంతోషం

సాగర్ కుడికాలువ ప్రాజెక్టు కమిటీ పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల పరిధిలో 30 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు ఉన్నాయి. 2003లో తొలిసారిగా సాగునీటి వినియో గదారుల సంఘాలు ఏర్పాటయ్యాయి. చివరిసారిగా 2015లో ఎన్నికలు జరిగాయి. 2020తో కాలపరిమితి ముగిసింది. గత వైసీపీ ప్రభుత్వం సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణను విస్మరించింది. దీంతో సాగు నీటి కాలువల నిర్వహణలో రైతుల భాగస్వామ్యం లేకుండా చేసింది. సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తే సాగు నీటి సరఫరా.. కాలువ మరమ్మతుల్లో అవి కీలక పాత్ర పోషిస్తాయి. ఈ దిశగా ప్రభుత్వం చేపట్టిన చర్యల్లో భాగంగానే నీటి సంఘాలకు ఎన్నికలు జరగనున్నాయి. తొమ్మిదేళ్ల తర్వాత సదరు సంఘాలకు ఎన్నికలు జరగనుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పల్లెల్లో సాగునీటి సంఘాల ఎన్నికల సందడి నెలకొంది. ఐదేళ్లు నిర్వీర్యమైన సాగు నీటి వ్యవస్థను కూటమి ప్రభుత్వం గాడిలో పెడుతోంది. జనవనరులలో రైతులను భాగస్వాములను చేస్తోంది. నీటి పంపిణీలో రైతులకు కీలక పాత్ర కల్పించనుంది.

ప్రశాంత ఎన్నికల నిర్వహణకు చర్యలు

సాగునీటి రంగాన్ని బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం సాగు నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తోంది. సమస్యాత్మక సంఘాలను గుర్తించి వీటిలో ప్రశాంత ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపడుతున్నారు. ఎన్నికలకు రైతుల ఓటర్ల లిస్టుల తయారీ బాధ్యతలను రెవిన్యూ శాఖకు అప్పగించారు. నీటి సంఘాల పరిధిని ఇప్పటికే జలవనరుల శాఖ గుర్తించింది. మైనర్ ఇరిగేషన్ అంటే చెరువుల కింద సాగు చేస్తున్న ఆయకట్టు రైతులకు ఓటు హక్కు కల్పిస్తారు. చెరువుల ఆయకట్టు పరిధిలోని రైతుల వివరాలను సంబంధిత శాఖ సేకరించింది. ఒక్కొక్క నీటి సంఘం పరిధిలో ఆయకట్టు ఆధారంగా రైతులకు ఓటు హక్కును కల్పిస్తారు. ఇందుకు సంబంధించి అయకట్టు పరిధిలో సర్వే నెంబర్లు సేకరించారు. ఏ సర్వే నెంబర్‌లో ఎంత మంది రైతులు ఉన్నారు, వీరిలో కౌలు రైతులు ఎంత మంది ఉన్నారో నిర్ధారిస్తారు. ఈ వివరాలు ఆధారంగా సాగు నీటి సంఘం పరిధిలో ఓటర్ల జాబితాలను సిద్ధం చేస్తున్నారు. జలవనరుల, రెవిన్యూ శాఖలు సంయుక్తంగా ఓటర్లను గుర్తిస్తాయి.

భూమి, పట్టాదారు పాసు పుస్తకం ఉంటేనే ఓటరు

సాగు నీటి సంఘాలకు ఎన్నికలకు సంబంధించి రైతులకు ఓటు హక్కు కల్పిస్తారు. భూమి, పట్టాదారు పాసు పుస్తకం ఉంటే రైతులను ఓటర్లుగా గుర్తిస్తారు. సాగునీరు సరఫరా చేసే ప్రాంతాల్లో భూములు ఉన్న రైతులను ఓటర్లుగా గుర్తిస్తారు. సర్వే నెంబర్లు ఆధారంగా సాగు నీటి సంఘాల వారీగా ఓటర్లను కేటాయిస్తారు. రుణ అర్హత కార్డులు పొందిన కౌలు రైతులకు ఓటు హక్కు కల్పిస్తున్నారు. డబ్ల్యూయూఏకు కమిటీలను టీసీ సభ్యులు ఎన్నుకుంటారు. ఈ సంఘాలు డిస్ట్రిబ్యూటరీ కమిటీలను ఎన్నుకుంటాయి. డీసీల నుంచి ప్రాజెక్టు కమిటీని ఎన్నుకుంటారు.

దృష్టి సారించిన ప్రధాన పార్టీలు

సాగునీటి సంఘాల ఎన్నికలను ప్రధాన పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా స్వీకరిస్తున్నాయి. సాధారణ ఎన్నికల అనంతరం జరగనున్న తొలి ఎన్నికలపై పార్టీలు దృష్టి సారించాయి. రైతుల వర్గాల్లో పట్టు నిలుపుకునేందుకు నేతలు సమాయత్తమయ్యారు.



కంపచెట్లతో నిండిపోయిన పెదనందిపాడు బ్రాంచ్ కెనాల్

నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలి

జాయింట్ కలెక్టర్‌కు రైతుల వినతి

బాపట్లరూరల్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన పంటకు నష్టపరిహారం ఇప్పించాలంటూ చినగంజాం మండలం పెదగంజాం రెవెన్యూ పరిధిలోని రైతులు సోమవారం కలెక్టరేట్ నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కారవేదికలో జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీవర్షాలకు చినగంజాం మండలం పెదగంజాం రెవెన్యూ పరిధిలోని కొమ్మమూరు కాల్వలో, కొత్తకాల్వ కింద ఉన్న వరిపంట, నారుమడులు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయి. ఈ రెవెన్యూ పరిధిలో సుమారు 800 ఎకరాలు వరినాట్లు వేసిన పొలం పూర్తిగా దెబ్బతింది. అదేవిధంగా కొత్తకాల్వ కింద సుమారు 800 ఎకరాలు వరినారుమడులు దెబ్బతిన్నాయి. మురుగుకాల్వ, సాగునీటి కాల్వలకు అనేకచోట్ల గండ్లుపడి పొలాలు నీటమునిగాయి. అధికారులు మా సమస్యను పరిశీలించి వెంటనే కాల్వలకు గండ్లు పూడ్చి నష్టపోయిన పంటకు వ్యవసాయాధికారులు నష్టపరిహారం ఇప్పించాలని కలెక్టర్‌కు వినతిని అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

డీఎస్సీ ఉచిత శిక్షణను వినియోగించుకోవాలి

జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి రాజదెబోరా

పర్చూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ప్రభుత్వం ద్వారా అందించనున్న ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికార అధికారి జె.రాజదెబోరా అన్నారు. సోమవారం మండలంలోని ఉప్పుటూరు గ్రామంలో ఉన్న ఎస్సీ బాలికల సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించారు. వసతులు, విద్యార్థుల హాజరు తదితర అంశాలను వార్డెన్ జి.అనంతలక్ష్మి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డీఎస్సీ పరీక్షలకు హాజరు అవుతున్న ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ప్రభుత్వం ఉచిత శిక్షణ, భోజన వసతి సదుపాయాన్ని కల్పిస్తుందన్నారు. అభ్యర్థులు ఈనెల 25లోపు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. జిల్లా కేంద్రంలో త్వరలో శిక్షణ తరగతులను ప్రారంభమవుతాయని తెలిపారు.

కొత్త వ్యక్తులు కన్పిస్తే సమాచారం ఇవ్వండి



ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్న ఎస్సైలు ఖాదర్‌బాషా, ప్రవీణ

అద్దంకి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద, కొత్త వ్యక్తులు కనపడితే వెంటనే సమాచారం అందించాలని ఎస్‌ఐ ఖాదర్‌బాషా అన్నారు. శ్రీ ప్రసన్నాంజనేయ నేస్తమా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్‌లకు యూనియన్ గుర్తింపు కార్డులను సోమవారం ఎస్‌ఐలు ఖాదర్‌బాషా, ప్రవీణ అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నేత పూనూరి నరేంద్ర, యూనియన్ ప్రెసిడెంట్ నాగిపోగు చక్రవర్తి, వైస్ ప్రెసిడెంట్ దాసి బుల్లియ్య, అన్యం నాగేశ్వరరావు, సెక్రటరీ బత్తుల చందు, తుళ్లూరి ఏసుదాసు, సురభి రాంబాబు, దొండపాటి రాజా, నల్లబోతుల శ్యామ్, ఆవుల రమణయ్య, దాసరి సిలోమాను, చుండూరి శ్రీను, దేవరకొండ కోటి, దాసరి కోటేశ్వరరావు, షేక్ ఖాజావలి, వడ్లమూడి మార్కు, పసుమర్తి ప్రభు కిరణ్ పాల్గొన్నారు.

హ్యాండ్‌బాగులో బంగారం అపహరణ

అద్దంకి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : బస్సు ఎక్కే మహిళ హ్యాండ్ బ్యాగ్‌లో బంగారం గొలుసు అపహరణకు గురైన సంఘటన సోమవారం మధ్యాహ్నం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. మద్దిపాడుకు చెందిన దయమ్మ అద్దంకిలో బంధువుల ఇంటికి వచ్చి బంగారం గొలుసు కొనుగోలు చేసి హ్యాండ్‌బ్యాగ్‌లో పెట్టుకొని ఆర్టీసీ బస్టాండ్‌కు వచ్చింది. మధ్యాహ్నం 2 గంటల సమయంలో మహిళ ఒంగోలు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు ఎక్కుతుండగా ఇద్దరు మహిళలు ఎదురుగా తోసుకుంటూ వచ్చారు. బస్ సీట్‌లో వెళ్లి కూర్చున్న తరువాత దయమ్మ హ్యాండ్ బ్యాగ్ చూడగా కోసి ఉంది. అందులో ఉండాల్సిన 3 సవర్ల బంగారం గొలుసు చోరీకి గురైనట్లు గుర్తించి, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

బాలికపై యువకుడి అసభ్య ప్రవర్తన

ప్రశ్నించిన తండ్రిపై దాడి

అద్దంకి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఓ యువకుడు బాలికకు డబ్బు ఆశ చూపి అసభ్యంగా ప్రవర్తించాడు. దీనిపై ప్రశ్నించిన తండ్రి పై దాడి చేయడంతో గాయాలయ్యాయి. బాధితుడి కథనం మేరకు.. అద్దంకి పట్టణంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన 11 ఏళ్ల బాలికకు ఏడుకొండలు నాలుగు రోజుల కిందట కూడా డబ్బు ఆశ చూపి ఇంట్లోకి రమ్మని పిలిచాడు. బాలిక కేకలు వేసింది. విషయాన్ని తండ్రికి చెప్పింది. దీంతో తండ్రి ప్రశ్నించడంతో ఏడుకొండలు దాడి చేశాడు. తలకు గాయమైంది. అతను స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో చేరారు. కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ఖాదర్‌బాషా తెలిపారు.

రోడ్డెక్కిన ముస్లింలు

మసీదు ప్రాంతంలో మద్యం దుకాణం వద్దంటూ డిమాండ్



తహసీల్దార్ గోపీకృష్ణకు వినతిపత్రం అందజేస్తున్న ముస్లింలు

ఈపూరుపాలెం(చీరాలటౌన్), అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : మసీద్ సమీపంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడంపై ముస్లింలు రోడ్డెక్కారు. చీరాల మండల పరిధిలోని ఈపూరుపాలెం - తోటవారి పాలెం రోడ్డులో ఉన్న మసీదు సమీపంలో షాపు నెంబర్ 69ని దక్కించుకున్న నిర్వాహకులు నిర్మాణాలు చేపట్టారు. ఈ క్రమంలో ఆగ్రహించిన ముస్లిం నాయకులు, మహిళలు సోమవారం ఆందోళనలు చేపట్టారు. విషయం తెలుసుకున్న ఈపూరుపాలెం ఎస్‌ఐ శివకుమార్ చేరుకుని వారిని సర్ది చెప్పారు. అనంతరం ముస్లింలు ర్యాలీగా చీరాల ఎక్సైజ్ కార్యాలయానికి చేరుకుని సీఐ నాగేశ్వరరావుకు, స్పందన కార్యక్రమంలో తహసీల్దార్ గోపీకృష్ణకు సమస్యను వివరించి, రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. అధికారులు సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు.

భర్త మృతదేహంతో అత్తారింటికి..

- మాకొద్దంటూ ఇంటికి తాళం వేసి వెళ్లిన తల్లి, సోదరుడు
- శ్మశానంలో ఉంచిన భార్య



శ్మశానవాటికలో ఉన్న రాఘవేంద్రరావు మృతదేహం

మార్టూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): కుటుంబసభ్యులు ఇంట్లోకి రానివ్వకపోవడంతో భార్య భర్త మృతదేహాన్ని శ్మశానంలో ఉంచింది. ఈ ఘటన బాపట్ల జిల్లా మార్టూరులో కలకలం రేపింది. ఏఎస్‌ఐ సయ్యద్ బాషా కథనం ప్రకారం.. మండలంలోని ద్రోణాదుల గ్రామానికి చెందిన కాళహస్తి రాఘవేంద్రరావుకు ఇద్దరు భార్యలు. వారిలో మొదటి భార్య చంద్రకళతో కడప జిల్లా రాజంపేటలో అతను ఉంటున్నాడు. వారికి ఇద్దరు కుమార్తెలు. రెండవ భార్య హైదరాబాద్‌లో ఉంటున్నారు. ఆదివారం ఉదయం పచ్చకామెర్లు, ఇతరత్రా అనారోగ్య కారణాలతో రాజంపేటలో రాఘవేంద్రరావు మృతిచెందారు. దీంతో రాఘవేంద్రరావు మృతదేహాన్ని భార్య చంద్రకళ అత్తారిల్లు అయిన ద్రోణాదులకు ఆదివారం రాత్రి తీసుకురాగా, మాకు అవసరం లేదంటూ అతని తల్లి, సోదరుడు ఇంటికి తాళం వేసి వెళ్లిపోయారు. దాంతో భర్త మృతదేహాన్ని మార్చురీ బాక్సులో పెట్టి బంధువుల సహాయంతో మార్టూరులోని శ్మశానవాటికకు తరలించింది. సోమవారం తన సోదరుడి మృతి అనుమానాస్పదంగా ఉందని నాగార్జున స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో, కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం సోదరుడికి అప్పగించగా మార్టూరు శ్మశాన వాటికలోనే అంత్యక్రియలు నిర్వహించారు. ఇదిలావుండగా మహిళలను వివాహం చేసుకుంటానని మోసం చేసి, వారి దగ్గర డబ్బులు కాజేసినట్లు పలు పోలీస్ స్టేషన్‌లలో మృతిచెందిన రాఘవేంద్రరావుపై కేసులు ఉన్నట్లు తెలిసింది.

సాగు నీటి సంఘాల.. ఎన్నికల నగారా

- ప్రకటన జారీ చేసిన కలెక్టర్ అరుణ్‌బాబు
- 274 నీటి సంఘాలకు 21న పోలింగ్
- 40 రోజుల్లో ప్రక్రియ పూర్తి
- కౌలు రైతులకూ ఓటు హక్కు
- పల్లెల్లో రైతు వర్గాల్లో సందడి
- పట్టు సాధించేందుకు ప్రధాన పార్టీల కసరత్తు

5వ పేజీ తరువాయి



కంపచెట్లతో నిండిపోయిన పెదనండిపాడు బ్రాంచ్ కెనాల్

274 సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు జలవనరుల శాఖ ఏర్పాట్లు చేస్తోంది. 274లో 55 సంఘాలు మైనర్ ఇరిగేషన్ శాఖ పరిధిలో ఉన్నాయి. ఈ సారి కౌలు రైతులకు ఓటు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సాగు నీటి సంఘాలకు ఆ తదుపరి డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, ఆ తర్వాత ప్రాజెక్టు కమిటీ ఎన్నిక జరగనుంది. ఈ ప్రక్రియ అంతా 40 రోజుల్లో పూర్తికానుంది. ఎన్నికల ప్రక్రియను జలవనరుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా ఇందులో రెవెన్యూ శాఖ కీలక పాత్ర పోషిస్తోంది. 21న ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం 40 రోజుల్లో ముగియ నుంది. ఈసారి కౌలు రైతులకు ఓటు హక్కును కల్పిస్తున్నారు. నీటి సంఘాల పరిధిలో టీసీలను 31న ప్రకటించనున్నారు. వీటిపై అభ్యంతరాలను 1 నుంచి స్వీకరిస్తారు. 3న టీసీల తుది జాబితాను విడుదల చేస్తారు. 3న డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, ప్రాజెక్టు కమిటీ నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నారు. 6న భూ యజమానుల జాబితా(ఓటర్ల)ను రూపొందించే ప్రక్రియ ప్రారంభమై 10న ముగుస్తుంది. 11, 12 తేదీల్లో ఓటర్ల జాబితాలపై అభ్యంతరాల స్వీకరణ, 13నఅభ్యంతరాల పరిష్కారం, ఓటర్ల తుది జాబితాలను ప్రకటిస్తారు. 20న నీటి వినియోగదారుల సంఘాలు (డబ్ల్యూయూఏ) నోటిఫికేషన్‌ను విడుదల చేస్తారు. 21న డబ్ల్యూయూఏలకు ఎన్నికలు నిర్వహిస్తారు. 21 నుంచి 23 తేదీలలోపె సంఘాల సభ్యులు, అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడి ఎన్నికలను పూర్తి చేస్తారు. 24 నుంచి 26 తేదీలలో నీటి పంపిణీ సంఘాలు (డీసీ)లు, 27 నుంచి 29 తేదీల మధ్య ప్రాజెక్టు కమిటీ(పీసీ) కార్యవర్గ ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంది.

తొమ్మిదేళ్ల తర్వాత ఎన్నికలు.. రైతుల్లో సంతోషం

సాగర్ కుడికాలువ ప్రాజెక్టు కమిటీ పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల పరిధిలో 30 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు ఉన్నాయి. 2003 తొలిసారిగా సాగునీటి వినియోగదారుల సంఘాలు ఏర్పాటయ్యాయి. చివరిసారిగా 2015లో ఎన్నికలు జరిగాయి. 2020తో కాలపరిమితి ముగిసింది. గత వైసీపీ ప్రభుత్వం సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణను విస్మరించింది. దీంతో సాగు నీటి కాలువల నిర్వహణలో రైతుల భాగస్వామ్యం లేకుండా చేసింది. సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తే సాగు నీటి సరఫరా.. కాలువ మరమ్మతుల్లో అవి కీలక పాత్ర పోషిస్తాయి. ఈ దిశగా ప్రభుత్వం చేపట్టిన చర్యల్లో భాగంగానే నీటి సంఘాలకు ఎన్నికలు జరగనున్నాయి. తొమ్మిదేళ్ల తర్వాత సదరు సంఘాలకు ఎన్నికలు జరగనుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పల్లెల్లో సాగునీటి సంఘాల ఎన్నికల సందడి నెలకొంది. ఐదేళ్లు నిర్వీర్యమైన సాగు నీటి వ్యవస్థను కూటమి ప్రభుత్వం గాడిలో పెడుతోంది. జనవనరులలో రైతులను భాగ స్వాములను చేస్తోంది. నీటి పంపిణీలో రైతులకు కీలక పాత్ర కల్పించనుంది.

భూమి, పట్టాదారు పాసు పుస్తకం ఉంటేనే ఓటరు

సాగు నీటి సంఘాలకు ఎన్నికలకు సంబంధించి రైతులకు ఓటు హక్కు కల్పిస్తారు. భూమి, పట్టాదారు పాసు పుస్తకం ఉంటే రైతులను ఓటర్లుగా గుర్తిస్తారు. సాగునీరు సరఫరా చేసే ప్రాంతాల్లో భూములు ఉన్న రైతులను ఓటర్లుగా గుర్తిస్తారు. సర్వే నెంబర్లు ఆధారంగా సాగు నీటి సంఘాల వారీగా ఓటర్లను కేటాయిస్తారు. రుణ అర్హత కార్డులు పొందిన కౌలు రైతులకు ఓటు హక్కు కల్పిస్తున్నారు. డబ్ల్యూయూఏకు కమిటీలను టీసీ సభ్యులు ఎన్నుకుంటారు. ఈ సంఘాలు డిస్ట్రిబ్యూటరీ కమిటీలను ఎన్నుకుంటాయి. డీసీల నుంచి ప్రాజెక్టు కమిటీని ఎన్నుకుంటారు.

ప్రశాంత ఎన్నికల నిర్వహణకు చర్యలు

సాగునీటి రంగాన్ని బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం సాగు నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తోంది. సమస్యాత్మక సంఘాలను గుర్తించి వీటిలో ప్రశాంత ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపడుతున్నారు. ఎన్నికలకు రైతుల ఓటర్ల లిస్టుల తయారీ బాధ్యతలను రెవిన్యూ శాఖకు అప్పగించారు. నీటి సంఘాల పరిధిని ఇప్పటికే జలవనరుల శాఖ గుర్తించింది. మైనర్ ఇరిగేషన్ అంటే చెరువుల కింద సాగు చేస్తున్న ఆయకట్టు రైతులకు ఓటు హక్కు కల్పిస్తారు. చెరువుల ఆయకట్టు పరిధిలోని రైతుల వివరాలను సంబంధిత శాఖ సేకరించింది. ఒక్కొక్క నీటి సంఘం పరిధిలో ఆయకట్టు ఆధారంగా రైతులకు ఓటు హక్కును కల్పిస్తారు. ఇందుకు సంబంధించి అయకట్టు పరిధిలో సర్వే నెంబర్లు సేకరించారు. ఏ సర్వే నెంబర్‌లో ఎంత మంది రైతులు ఉన్నారు, వీరిలో కౌలు రైతులు ఎంత మంది ఉన్నారో నిర్ధారిస్తారు. ఈ వివరాలు ఆధారంగా సాగు నీటి సంఘం పరిధిలో ఓటర్ల జాబితాలను సిద్ధం చేస్తున్నారు. జలవనరుల, రెవిన్యూ శాఖలు సంయుక్తంగా ఓటర్లను గుర్తిస్తాయి.

దృష్టి సారించిన ప్రధాన పార్టీలు

సాగునీటి సంఘాల ఎన్నికలను ప్రధాన పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా స్వీకరిస్తున్నాయి. సాధారణ ఎన్నికల అనంతరం జరగనున్న తొలి ఎన్నికలపై పార్టీలు దృష్టి సారించాయి. రైతుల వర్గాల్లో పట్టు నిలుపుకునేందుకు నేతలు సమాయత్తమయ్యారు.

సంతకాలు నావే...ఆర్డర్లు ఫేక్

- పూర్వ డీపీవో ఉషారాణి వ్యవహారశైలిపై అవాక్కు
- విచారణాధికారులను ముప్పుతిప్పలు పెట్టిన వైనం
- కొత్తగా వచ్చిన అధికారిపై నిందలు వేసే ప్రయత్నాలు
- అయోమయంలో గ్రేడ్-5, 6 సిబ్బంది
- తమ పరిస్థితి ఏమిటని ఆందోళన
- విచారణ అనంతరం కలెక్టర్‌ను కలిసిన ఉద్యోగులు



పూర్వ డీపీవోను విచారిస్తున్న త్రిసభ్య కమిటీ

ఒంగోలు కలెక్టరేట్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): జిల్లా పంచాయతీ పరిధిలోని గ్రేడ్-5, గ్రేడ్-6 (సచివాలయ కార్యదర్శులు) ఉద్యోగుల బదిలీల్లో చోటుచేసుకున్న అవినీతి, అక్రమాలు వెలుగులోకి వస్తుండటంతో ఆ తప్పులను ఇతరులపై నెట్టి వేసే ప్రయత్నాలు చేస్తుండటంపై విచారణాధికారులు విస్తుపోయారు. పంచాయతీ కార్యదర్శుల బదిలీలల్లో అక్రమాలపై ఫిర్యాదులు అందడంతో కలెక్టర్ తమీమ్ అన్సారియా త్రిసభ్య కమిటీని విచారణకు నియమించారు. ఫారెస్టు సెటిల్‌మెంట్ ఆఫీసర్ లోకేశ్వరరావును చైర్మన్‌గా, జిల్లా పరిషత్ సీఈవో చిరంజీవి, జిల్లా ఆడిట్ అధికారి శంకర్‌నారాయణరెడ్డిలను సభ్యులుగా నియమించారు. దీంతో వారు సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని ఫారెస్టు సెటిల్‌మెంట్ కార్యాలయంలో విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీల ఉత్తర్వులు పొందిన ఉద్యోగులను విచారించారు. ఈ సందర్భంగా తాము పడిన ఇబ్బందులను వారు విచారణాధికారుల ఎదుట ఏకరువు పెట్టారు.

ఉత్తర్వులు ఇచ్చారు.. చేర్చుకోవద్దన్నారు

తమకు బదిలీ ఉత్తర్వులు ఇచ్చారని, కానీ విధుల్లో చేర్చుకోవద్దని ఎంపీడీవోలకు ఫోన్‌లు చేసి చెప్తున్నారని ఉద్యోగులు విచారణాధికారుల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఉద్యోగంలో చేరిన నాటి నుంచి ఇటువంటి పరిస్థితి ఎప్పుడూ ఎదురుకాలేదన్నారు. న్యాయం చేసి ఆదుకోవాలని విచారణాధికారులకు విన్నవించారు. తదనంతరం జిల్లా పంచాయతీ పూర్వ ఇన్‌చార్జి అధికారి ఉషారాణిని కూడా విచారణ చేశారు. ఆ సమయంలో ఆమె చెప్పిన మాటలు విని విచారణాధికారులు అవాక్కయ్యారు. ఆ బదిలీల ఉత్తర్వులపై సంతకాలు మాత్రం తనవేనని, కానీ ఆ ఉత్తర్వులు మాత్రం ఫేక్ అని చెప్పినట్లు సమాచారం. మరోవైపు ఇటీవల జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన గొట్టిపాటి వెంకటనాయుడు వారిని చేర్చుకోవద్దని ఎంపీడీవోలకు ఫోన్ చేసి చెప్పారని నెపం ఆయనపై మోపే ప్రయత్నం చేశారు. దీంతో విచారణాధికారులు తలలు పట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ప్రస్తుత డీపీవో రాకముందే బదిలీలు

జిల్లా పంచాయతీ అధికారి వెంకటనాయుడు పది రోజుల క్రితమే బాధ్యతలు స్వీకరించారు. అప్పటికే ఉద్యోగుల బదిలీల ప్రక్రియ కూడా ముగిసింది. ఇప్పుడు ఆ తప్పును కప్పిపుచ్చేందుకు ఉషారాణి ఇతరులపై నెట్టివేస్తున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు జిల్లా పంచాయతీ కార్యాలయంలో పనిచేసే ఇతర ఉద్యోగులపై కూడా ఆ నెపం మోపే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లా అధికారిగా ఉన్న సమయంలో కలెక్టర్ ఇచ్చిన ప్రొసీడింగ్స్ ప్రకారం బదిలీలు చేయాల్సి ఉండగా అందుకు భిన్నంగా చేపట్టడాన్ని విచారణాధికారులు ప్రశ్నించినట్లు తెలిసింది. దానిపై సరైన సమాధానం చెప్పకుండా దాటివేయడమే కాకుండా ఆ తప్పులను ఇతరులపై నెట్టేందుకు ప్రయత్నించినట్లు సమాచారం.

తలలుపట్టుకుంటున్న విచారణాధికారులు

పూర్వ డీపీవో ఉషారాణి చెప్తున్న మాటలతో విచారణాధికారులకు కూడా ఏమి చేయాలో తెలియక తలలు పట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నట్లు సమాచారం. విచారణాధికారులు ఏ అంశాన్ని ప్రస్తావించినా దానిపై కాకుండా ఇతర అంశాలను పదేపదే ప్రస్తావించినట్లు తెలిసింది. దీంతో విచారణాధికారులు చేసేదేమీ లేక జిల్లా పంచాయతీ కార్యాలయం నుంచి బదిలీల సమయంలో కలెక్టర్ ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను తెప్పించుకొని వాటిని క్షుణ్ణంగా పరిశీలించినట్లు సమాచారం. కలెక్టర్ ఇచ్చిన ప్రొసీడింగ్స్‌కు, ఉద్యోగుల బదిలీల ఉత్తర్వులకు అసలు సంబంధం లేకుండా ఉన్నట్లు తెలిసింది. కాగా విచారణ సమయంలో ఉషారాణి చెప్పిన సమాధానం తెలిసి బాధిత ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. వెంటనే వారు తమ ఉత్తర్వులను తీసుకుని కలెక్టర్ తమీమ్ అన్సారియాను కలిశారు. ఆమె ఎదుట తమ ఆవేదన, ఆందోళనను వెలిబుచ్చారు. కాగా విచారణ సమయంలో తప్పులను కప్పిపుచ్చేందుకు, ఇతర ఉద్యోగులపై నెట్టివేసే ప్రయత్నాలు చేస్తున్నారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.



ప్రమాణ స్వీకారోత్సవ సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు మేరుగ నాగార్జున

అధైర్యపడవద్దు.. అండగా ఉంటాం

మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు మేరుగ

బాపట్ల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ శ్రేణులు అధైర్యపడవద్దు అండగా ఉంటామని మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు మేరుగ నాగార్జున అన్నారు. పట్టణంలోని ఎంఎస్‌ఆర్ కల్యాణ మండపంలో పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నాగార్జున సోమవారం ప్రమాణ స్వీకారోత్సవం చేశారు. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి నివాసం దగ్గర నుంచి పార్టీశ్రేణులు బైక్ ర్యాలీతో కల్యాణ మండపానికి చేరుకొని నాగార్జునకు ఘనస్వాగతం పలికారు. గజమాలలతో సత్కరించారు. కార్యక్రమానికి కోన రఘుపతి అధ్యక్షత వహించగా మేరుగ మాట్లాడుతూ వైసీపీ శ్రేణులు తలెత్తుకొని తిరిగే పరిస్థితికి వస్తుందన్నారు. ఎక్కడ అన్యాయం జరిగిన జగన్‌సైన్యం వస్తుందని భరోసానిచ్చారు. ప్రతి గ్రామంలో తిరిగి ఏ ఒక్క కార్యకర్తకు అన్యాయం జరిగిన అండగా ఉండి పోరాటం చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వంలో వైసీపీశ్రేణులపై దాడులు పెరిగిపోయాయన్నారు. పోలీసులు కళ్ళుమూసుకొని వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రెడ్‌బుక్‌పాలన చేస్తూ వైసీపీ శ్రేణులను భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారన్నారు. చట్టాలు ఉన్నాయని చట్టప్రకారం చర్యలు తీసుకొని కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల ఇన్‌చార్జిలను సమన్వయ పర్చుకుంటూ పనిచేస్తానన్నారు.

ప్రమాణస్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉమ్మడి ప్రకాశం రీజనల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పనితీరు దారుణంగా ఉందని అన్నారు.

వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, యాంకర్ శ్యామల మాట్లాడుతూ సనాతన ధర్మం అడ్డుపెట్టుకొని తప్పులు చేస్తున్నారన్నారు. వైసీపీ కార్యకర్తలే పార్టీకి పునాదులు అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, దర్శి ఎమ్మెల్యే బూచెపల్లి శివప్రసాదరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గాదె మధుసూదనరెడ్డి, చీరాల, రేపల్లె, వేమూరు, అద్దంకి ఇన్‌చార్జులు, ప్రకాశం జడ్పీ చైర్‌పర్సన్ కె.వెంకాయమ్మ, దూపాటి నాగరాజు, మాధవరావు, కనకారావు, బాపట్ల నాయకులు కాగిత సుధీర్‌బాబు, కోకి రాఘవరెడ్డి, జోగి రాజా, డి.సీతారామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగం ఇప్పిస్తానంటూ మోసం

- రూ.5లక్షలు కాజేశారని ఫిర్యాదు
- న్యాయం చేయాలంటూ ఎస్పీకి బాధితుడి వినతి

బాపట్లరూరల్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : హోంగార్డ్ ఉద్యోగం ఇప్పిస్తానంటూ రూ.5లక్షలు తీసుకొని ఓ వ్యక్తి తనను మోసం చేశాడంటూ చీరాల మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన కావూరి కోటిరెడ్డి అనే వ్యక్తి సోమవారం బాపట్ల ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదికలో ఎస్పీకి వినతిపత్రాన్ని అందజేశాడు. అనంతరం ఎస్పీ కార్యాలయం ఎదుట విలేకరులతో మాట్లాడుతూ చీరాల మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన బక్కా హరికృష్ణారెడ్డి అనే వ్యక్తి హోంగార్డు ఉద్యోగం ఇప్పిస్తానని నా దగ్గర సుమారు రూ.5లక్షలు తీసుకొని ఉద్యోగం ఇప్పించకపోగా రెండేళ్లయినా సమాధానం చెప్పడంలేదని, అదేమని అడిగితే ఉద్యోగం మీకొడుకుకు ఇప్పిస్తానని మభ్య మాటలు చెప్తున్నారని అన్నారు. నేను ఇచ్చిన డబ్బులు గురించి అడుగుతుంటే మాపై దౌర్జన్యం చేస్తున్నారని తెలిపారు. మోసం చేసిన బక్కా హరికృష్ణారెడ్డి అతని అల్లుడు సత్యనారాయణరెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని వేడుకున్నారు.

ఆధ్యాత్మిక చింతన అందరికీ అవసరం

ఈపూరుపాలెం(చీరాలటౌన్), అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరికీ అవసరమని, అప్పుడే మనసు ప్రశాంతగా ఉంటుందని బూదాటి రాంప్రసాద్, సుజాత దంపతులు పేర్కొన్నారు. మండల పరిధిలోని ఈపూరుపాలెం పద్మనాభునిపేటలోని శ్రీభద్రావతి సమేత భావనాఋషి దేవస్థానానికి దేవస్థాన వైస్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ దంపతులు రంగుల నిమిత్తం రూ.లక్ష నగదును విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా కమిటీ ప్రతినిధులు వారిని అభినందించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు అవ్వారు బాలకృష్ణమూర్తి, అధ్యక్షుడు భట్టు వెంకట సుబ్బయ్య, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కేజీబీవీ పోస్టులకు భారీ డిమాండ్

ఒంగోలు విద్య, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లోని కాంట్రాక్టు పోస్టులకు భారీ డిమాండ్ ఏర్పడింది. ఈ పోస్టులు కేవలం 2024-25 విద్యా సంవత్సరానికి మాత్రమేనని నోటిఫికేషన్‌లో పేర్కొన్నా అభ్యర్థులు అత్యధిక సంఖ్యలో దరఖాస్తులు చేశారు. జిల్లాలోని 38 కేజీబీవీల్లో బోధన, బోధనేతర పోస్టులు ఉండగా 1,930 మంది దరఖాస్తు చేశారు. 42 బోధన పోస్టులకు 1,331, తొమ్మిది బోధనేతర పోస్టులకు 599 దరఖాస్తులు అందాయి. బోధన పోస్టుల్లో ఒక ప్రిన్సిపాల్ పోస్టుకు 128 మంది, రెండు పీఈటీ పోస్టులకు 46, నాలుగు ఇంగ్లీషు పోస్టులకు 69, ఆరు గణితం పోస్టులకు 259, ఐదు పీఎస్ పోస్టులకు 103, మూడు ఎస్‌ఎస్ పోస్టులకు 223 మంది దరఖాస్తు చేసుకున్నారు. మూడు సోషల్ పోస్టులకు 190, పీజీటీ ఫిజిక్స్ రెండు పోస్టులకు 34, రెండు కెమిస్ట్రీ పోస్టులకు 42, రెండు బాటనీ పోస్టులకు 47, రెండు జువాలజీ పోస్టులకు 43, రెండు జీఎఫ్‌సీ పోస్టులకు నాలుగు, ఎనిమిది పార్ట్‌టైం టీచర్ పోస్టులకు 143, బోధనేతరంలో మూడు వార్డెన్ పోస్టులకు 312, ఆరు అకౌంటెంట్ పోస్టులకు 287 దరఖాస్తులు వచ్చాయి. కాంట్రాక్టు పోస్టులకు పెద్దఎత్తున దరఖాస్తులు రావడం నిరుద్యోగ సమస్య తీవ్రతకు దర్పణం పడుతోంది. ట్రిపుల్ ఐటీ లాంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో ఇంజనీరింగ్ పూర్తిచేసిన విద్యార్థినులు కూడా ఈ పోస్టుల కోసం పోటీ పడుతున్నారంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థమవుతుంది.

చీరాలలో రెచ్చిపోయిన రేషన్ దొంగలు

- ఏకంగా అర్ధరాత్రి హైవేలో హల్‌చల్
- ఆపై కొట్లాట
- ఆధిపత్య పోరులో సింహభాగం సిండికేట్ వ్యాపారి జులుం
- అక్రమంగా ఒక వ్యక్తి తరలిస్తున్న సరుకు తనకివ్వలేదని దాడి
- దీంతో స్టేషన్‌ను ఆశ్రయించిన చిరుదొంగ
- బాధితుడు పీడీఎఫ్ పత్రిక విలేకరి కావడం విశేషం

చీరాలటౌన్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : చీరాలలో రేషన్ మాఫియా రెచ్చిపోయింది. ఏకంగా అర్ధరాత్రి చిరుదొంగపై అహంకారం చూపి దాడికి తెగబడ్డారు. ఈ ఘటన 216 జాతీయ రహదారిలోని హాయ్ రెస్టారెంట్ సమీపంలో చోటుచేసుకుంది. పేరాలకు చెందిన హరీష్ పోగు చేసిన సుమారు 80 బస్తాల రేషన్ బియ్యంను ఉప్పుగుండూరుకు వాహనం ద్వారా అర్ధరాత్రి తరలిస్తున్నారు. అయితే ఇప్పటికే సిండికేట్‌గా మారి రేషన్ మాఫియా డాన్‌గా హవా సాగిస్తున్న ఒంగోలుకు చెందిన ప్రసాద్, ఉప్పుగుండూరుకు చెందిన రాజా, మరో ఇద్దరు దారికాచి తెగబడ్డారు. కారులో వచ్చి సినిమా తరహాలో వెంటపడి పట్టుకున్నారు. క్రికెట్ వికెట్లతో విచ్చలవిడిగా దాడి చేశారు. చిరుదొంగ తరలిస్తున్న 80 బస్తాలు బియ్యంతో ఉడాయించారు. దీంతో చిరుదొంగ హరీష్ టూటౌన్ పోలీసుల ను ఆశ్రయించాడు. ఇప్పటికే రెండు వర్గాలను విచారించిన పోలీసులు కేసు నమోదు చేసేందుకు మొగ్గు చూపినట్లు తెలుస్తుంది.

కిరాతక ప్రియుడు

- వివాహితపై హత్యాయత్నం
- దేగరమూడిలో ఘటన
- గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి

మార్టూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : భర్తకు దూరంగా ఉంటూ,వివాహేతర సంబంధం ఉన్న మహిళను ప్రియుడు కిరాతకంగా కత్తితో నరికిన దారుణం ఆదివారం రాత్రి బాపట్ల జిల్లా మార్టూరు మండలం దేగరమూడి గ్రామంలో జరిగింది. ఈ ఘటనలో బాధితురాలు సూరేపల్లి మేరీ(27) గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం అర్ధరాత్రి మృతి చెందింది. నిందితుడు కండె వరప్రసాద్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. మేరీకి 7 ఏళ్ల అబ్బాయి, 4ఏళ్ల కూతురు ఉన్నారు. సోమవారం స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎం.శేషగిరిరావు ఆ వివరాలను తెలిపారు. మండలంలోని రాజుపాలెం లోని జయంతినగర్‌కు చెందిన సూరేపల్లి నాగరాజు పెద్ద కుమార్తె మేరీ. 9 ఏళ్ల కిందట మేరీని పల్నాడు జిల్లా గొట్టిపాడు గ్రామానికి చెందిన నాగండ్ల నాగేంద్రబాబుతో వివాహం జరిగింది. వారికి ఇద్దరు పిల్లలు. తర్వాత కొన్ని కారణాలు వలన భర్తకు దూరంగా మేరీ తన పిల్లలతో కలిసి తండ్రి ఇంటివద్ద రాజుపాలెంలో ఉంటోంది. రెండేళ్ల కిందట పొగాకు పచ్చాకు పనుల నిమిత్తం మేరీ నెల్లూరు జిల్లా ఆత్మకూరు మండలంలోని డీసీపల్లి గ్రామానికి వెళ్లగా అక్కడ వరప్రసాద్ అనే వ్యక్తితో ఆమెకు పరిచయం అయింది. అతనిది కొరిశపాడు మండలం ఎర్రపాలెం గ్రామం. భార్యతో దూరంగా ఉంటున్నాడు. వరప్రసాద్, మేరీ సహజీవనం చేస్తూ డీసీపల్లిలో ఉంటున్నారు. తండ్రి నాగరాజు అనారోగ్య కారణంగా దేగరమూడిలో అద్దె ఇంటిలో తన ఇద్దరు కుమార్తెలతో ఉంటున్నారు. మేరీ తండ్రిని చూసేందుకు రెండునెలల కిందట దేగరమూడి వచ్చి అక్కడే ఉంటోంది. తన దగ్గరకు రావాలని ప్రసాద్ తరచుగా మేరీని ఒత్తిడి చేసేవాడు. మేరీ వెళ్లకపోవడంతో ఆగ్రహానికి గురైన ప్రసాద్ ఆదివారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో మేరీ ఇంటికి వెళ్లి బయటకు రమ్మన్నాడు. ఆమె వచ్చాక కంట్లో కారం చల్లి కత్తితో ఆమె మెడ, తల, భుజంపై గాయపరిచి పరారయ్యాడు. ఈ సంఘటనతో పెద్దగా కేకలు వేసిన మేరీ విపరీతమైన రక్తస్రావానికి గురై కుప్పకూలింది. కుటుంబ సభ్యులు ఆమెను ఆటోలో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అర్ధరాత్రి మృతి చెందింది. తండ్రి నాగరాజు ఫిర్యాదు మేరకు మేరీ మృతదేహానికి పోస్టు మార్టమ్ నిర్వహించామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని శేషగిరిరావు తెలిపారు. నిందితుని కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

స్కూల్ భవనాలకు వైసీపీ శాపం

- సిమెంట్ బిల్లులు చెల్లించకపోవడంతో సరఫరా నిలిపివేత
- ఆగిపోయిన నిర్మాణ పనులు
- విద్యార్థులు, ఉపాధ్యాయులకు తప్పని అవస్థలు
- కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలని విజ్ఞప్తి

మార్టూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మండలంలో రెండేళ్ల కిందట పూర్తికావలసిన పాఠశాలల భవనాల నిర్మాణం అర్థాంతరంగా నిలిచిపోయాయి. సిమెంట్ కొరత, సిమెంట్ రాకపోవడంతో పనులు ఆగపోయాయి. ప్రతి స్కూలు భవన నిర్మాణానికి ఎంతో కొంత నిధులు ఉన్నప్పటికీ సిమెంట్ లేకపోవడంతో భవనాలు నిర్మాణం జరగలేదు. వైసీపీ పాలనలో దాదాపుగా మూడేళ్ల కిందట నాడు-నేడు కింద మండలంలో రెండవ ఫేజు లో 23 స్కూళ్ల భవన నిర్మాణాలకు రూ.9 కోట్ల నిధులు మంజూరయ్యాయి. వాటిలో శిథిలమైన కొన్ని భవనాలను తొలగించి వాటి స్థానంలో కొత్తవాటిని నిర్మిస్తుండగా, హైస్కూళ్లలో అదనపు తరగతి గదులు, 3 అంగనవాడీ భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయి. మండలంలో మార్టూరులో సంపత్‌నగర్ లో, గొట్టిపాటి నగర్‌లో, వలపర్ల బీసీ కాలనీ తదితర గ్రా మాలలో ప్రాథమిక పాఠశాలల


సంపత్‌నగర్‌లో స్లాబ్ దశలో ఆగిపోయిన పాఠశాల భవన నిర్మాణం

భవనాల నిర్మాణం, మార్టూరు, ద్రోణాదుల తదితర హైస్కూల్స్‌లో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ భవనాల నిర్మాణం కోసం అప్పటి ప్రభుత్వం వివిధ కంపెనీల నుంచి సిమెంట్‌ను పంపించింది. బస్తా ధర రూ.250 నుంచి రూ.260 చెల్లించారు. తర్వాత సిమెంట్ రావడం లేదు. దీంతో పనులు ఎక్కడివక్కడ నిలిచిపోయాయి.

సిమెంట్ బిల్లులు వైసీపీ చెల్లించకపోవడంతో ఆయా కంపెనీల వారు సిమెంట్‌ను పంపడం ఆపేశారు. ప్రత్యామ్నాయంగా ప్రైవేటు వ్యక్తుల దగ్గర సిమెంట్‌ను కొనే అవకాశం లేకపోవడంతో స్కూలు పనులను నిలిపివేశారు. కొన్ని స్కూల్ భవనాలు స్లాబు దశలో ఉండగా, మరికొన్ని ప్లాస్టింగ్ చేయాల్సి ఉంది. ద్రోణాదుల హైస్కూల్లో అదనపు తరగతి గదులు ఇనుప పిల్లర్లు పోసిన దశలో ఉన్నాయి. ఇంకా వివిధ దశలలో భవనాల నిర్మాణాలు ఉన్నాయి. మండలంలో దాదాపుగా రూ.5కోట్లతో పనులు జరిగినట్లు ప్రధానోపాధ్యాయులు చెప్తున్నారు. స్కూల్ భవనాల పూర్తికి కూటమి ప్రభుత్వం స్పందిస్తేనే విద్యార్థులు, ఉపాధ్యాయుల అవస్థలు తీరుతాయి. మన బడి, మన భవిష్యత్ కార్య క్రమాన్ని ప్రవేశపెట్టిన కూటమి ప్రభుత్వం సిమెంట్‌ను సరఫరా చేస్తే తిరిగి పనులు ప్రారం భించవచ్చని ఉపాధ్యా యులు చెప్తున్నారు. ఈ విషయమై ఎంఈవో వస్రాంనాయక్ మా ట్లాడుతూ సిమెంట్ రాకపోవడంతో స్కూలు భవనాల నిర్మాణాల పనులు ఆగిన మాట వాస్తవమన్నారు. ఈ విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు.


ద్రోణాదుల హైస్కూల్‌లో పునాదికే పరిమితమైన తరగతి గది

తెలుగు ఉపాధ్యాయుడికి జాతీయ సేవా పురస్కారం

అద్దంకిటౌన్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : అద్దంకి మండలంలోని మైలవరం జడ్పీ పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న వంగెవరపు రమేష్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జాయతీ సేవా పురస్కారం అందుకున్నారు. హెల్ప్ స్వచ్ఛంద సంస్థ తృతీయ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం సత్తెనపల్లిలోని ఐఎంఏ హాల్‌లో జరిగాయి. ఈ వేడుకలల్లో వివిధ రంగాలలో సేవలు అందించిన వారికి పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయుడు రమేష్ 22 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాలల్లో పని చేస్తూ బాలికల విద్యా పట్ల పోత్సాహ కార్యక్రమాలు, పాఠశాల అభివృద్ధికి, బడిబయట పిల్లలను బడిలో చేర్పించడం, అభినవ కవిగా కవితా కథనాలతో రచనలు చేయడం, సామాజిక కార్యకర్తగా సేవలందిస్తున్నారు. ఆయన సేవలకుగాను భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జాతీయ సేవా పురస్కారాన్ని ఫౌండేషన్ వ్యవస్థాపకులు కె.బుల్లిబాబుతో పాటు అతిథులు అందజేశారు. రమేష్‌కు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.


పురస్కారం అందుకుంటున్న రమేష్

పోలీస్ అమర వీరులకు నివాళి

బల్లికురవ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : బల్లికురవ మండల కేంద్రంలో సోమవారం పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ జీవీ చౌదరి, పోలీసు సిబ్బంది విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అమరులైన పోలీసు సిబ్బందికి నివాళులర్పించారు.


బల్లికురవలో ర్యాలీ చేస్తున్న పోలీసు సిబ్బంది

ఎన్‌సీసీ విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం

వేటపాలెం (చీరాల), అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఎన్‌సీసీ శిక్షణ పొందిన పందిళ్లపల్లి హైస్కూల్ విద్యార్థులకు సోమవారం ఏ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా 23 (ఏ) ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ సునీల్ గౌతమ్ మాట్లాడుతూ పాఠశాలలో 8, 9 చదువుతున్న 36 మందికి రెండు సంవత్సరాలు ఎన్‌సీసీలో శిక్షణ ఇచ్చామన్నారు. శిక్షణ పూర్తి చేసినవారికి ఏ సర్టిఫికెట్లను అందజేశామన్నారు. ఎన్‌సీసీ క్రమశిక్షణకు మారుపేరన్నారు. నేర్చుకున్న అంశాలను జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు ఉపయోగంచుకోవాలని క్యాడెట్లకు సూచించారు. కార్యక్రమంలో సూల్ హెచ్‌ఎం ఎం.శేఖరరావు, ఎన్‌సీసీ సెకండ్ ఆఫీసర్ తోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులతో ప్రతినిధులు

రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తాం

ఈఈ మస్తాన్‌రావు


బల్లికురవ. అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : రైతులకు నాణ్యమైన వ్యవసాయ విద్యుత్‌ను అందిస్తామని ఆ శాఖ అద్దంకి డీవిజన్ ఈఈ నల్లూరి మస్తాన్‌రావు తెలిపారు. సోమవారం మండలంలోని గుంటుపల్లి, చెన్నుపల్లి గ్రామాలలో రైతులతో విద్యుత్ అధికార్లు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఈఈ మాట్లాడుతూ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకొన్న రైతులకు సకాలంలో కొత్త లైన్లు ఏర్పాటు చేసి మెరుగైన విద్యుత్‌ను అందజేస్తామన్నారు. గ్రామాల వారీగా రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారికి అవసరమైన లైన్లను మంజూరు చేయిస్తామన్నారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు పంటలకు పగటి సమయంలో 9 గంటల కరెంట్ అందిస్తామని, ఈమేరకు రైతులకు అవగాహన సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలలో గృహాలకు లోవోల్టేజీ సమస్య రాకుండా ట్రాన్స్‌పార్మర్లను ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను మార్పు, త్రిఫేజ్ లైన్ ఏర్పాటుకు శరవేగంగా పనులు జరుగుతున్నట్లు ఈఈ మస్తాన్‌రావు తెలిపారు. సమావేశంలో మార్టూరు ఏడీఈఈ సురేంద్రబాబు, ఏఈ శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు మలినేని గోవిందరావు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయానికి శంకుస్థాపన

- వైభవంగా స్వామి వారి కల్యాణం
- పాల్గొన్న మంత్రి గొట్టిపాటి సతీమణి ఝాన్సీ

అద్దంకి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చినకొత్తపల్లి డొంక వద్ద శ్రీయాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐల సహకారంతో భూ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయం నిర్మాణానికి సోమవారం ఉదయం శంకుస్థాపన చేశారు. అనంతరం స్వామి వారి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సతీమణి ఝాన్సీ ఈ పూజలలో పాల్గొన్నారు. ట్రస్ట్ ఫౌండర్, ఎన్ఆర్ఐ దేవినేని శ్రీకాంత్, రామకృష్ణ, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


స్వామి కల్యాణం నిర్వహిస్తున్న పూజారులు


పూజలో పాల్గొన్న గొట్టిపాటి ఝాన్సీ

ఇంకొల్లు నుంచి గుంటూరుకు బస్సు

ఇంకొల్లు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఇంకొల్లు నుంచి గుంటూరు వెళ్లేందుకు బస్సు లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని పలువురు ఆర్టీసీ రీజియన్ అధికారికి విన్నవించారు. దీనిపై స్పందించిన గుంటూరు ఆర్ఎం రవికాంత్ పల్లె వెలుగు బస్సు సర్వీసును నడుపుతామని హామీ ఇచ్చారు. బస్సు లేకపోవడంతో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను గుంటూరు ఆర్టీసి రీజియన్ అధికారికి పలువురు విన్నవించగా ఆయన స్పందించారు. మంగళవారం నుంచి బస్సు సర్వీసు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఇంకొల్లు నుంచి ఉదయం 8 గంటలకు, సాయంత్రం 5 గంటలకు బస్సు బయలుదేరుతుందని మండల ప్రయాణికుల సంఘం అధ్యక్షుడు మోహనకృష్ణ తెలపారు. అక్టోబరు చివరిలోగా జిల్లా కేంద్రం బాపట్ల నుంచి కూడా ఇంకొల్లుకు ఒక సర్వీసు నడపనున్నట్లు తెలిపారు.

ఆంధ్రకేసరి వర్సిటీ టీంకు 8 మంది ఎంపిక

వేటపాలెం(చీరాల), అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి) : ఆంధ్రకేసరి యూనివర్సిటీ బాల్‌బాడ్మింటన్ టీం ఎంపికకు కొత్తపేట రావి సుబ్బారాయుడు, జయలక్ష్మి ఇండోర్ స్టేడియంలో సోమవారం సెలక్షన్స్ జరిగాయి. అంతరకళాశాలల నుంచి హాజరైన 30 టీంల నుంచి 8 మందిని వర్సిటీ టీంకు ఎంపిక చేశారు. ఆ టీం ఈ నెల 25న చెన్నై ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో జరిగే పోటీలలో పాల్గొంటుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో బీబీహెచ్ విద్యా సంస్థల వైస్ ప్రెసిడెంట్ కె.ఏకాంబరేశ్వరబాబు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సీహెచ్ వాసుదేవరావు, యూనివర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ దేవి వరప్రసాద్, సెలక్షన్ కమిటీ మెంబరు సాయి సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ, బీబీహెచ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆదిలక్ష్మి, క్రీడాకులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

వేటపాలెం(చీరాల), అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ శాఖ చీరాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.జాన్‌థామస్ పర్యవేక్షణలో సోమవారం 36 బృందాలు వేటపాలెంలో విద్యుత్ మీటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 3,119 సర్వీసులను తనిఖీ చేశారు. అందులో 76 సర్వీసులు అధికలోడు వినియోగిస్తున్నట్లు గుర్తించి వాటికి రూ.3,76,200 అపరాధ రుసుము వేశామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వేటపాలెం, చీరాల, పర్చూరు డీఈఈలు జె.శ్రీనివాసులు, బి. హరిప్రసాదరావు, ఎస్.రమేష్, చీరాల, వేటపాలెం మండలాల ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల అందజేత

అద్దంకిటౌన్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : శింగరకొండలోని వృద్ధుల ఆశ్రమంలోని వృద్ధులకు డాక్టర్ హేమ మాధురి దుప్పట్లు, పండ్లు అందజేశారు. సోమవారం కాకానిపాలెం అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మేకా హేమామాధురి తన తల్లి శాంత జ్ఞాపకార్థం శ్రీరామా వృద్ధాశ్రమంలో దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బందితో ఆశ్రమ నిర్వాహకులు రంగయ్య పాల్గొన్నారు.

అధైర్య పడకండి..అండగా ఉంటాం

కరణం వెంకటేష్

వేటపాలెం(చీరాల), అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి) : అధైర్యపడకండి.. అండగా ఉంటామని వైసీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ శ్రీను కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఇటీవల అనుమానాస్పదంగా మృతిచెందిన పులి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను సోమవారం వెంకటేష్ పరామర్శించారు. అనంతరం ఘటన జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. పోలీసులు విచారణను వేగవంతం చేయాలన్నారు. అంతకు ముందు బాపట్ల జిల్లా వైసీపీ అధ్యక్షునిగా మాజీ మంత్రి మేరుగ నాగార్జున ప్రమాణ స్వీకారంలో పాల్గొన్నారు. అతని వెంట వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.


పరామర్శిస్తున్న వెంకటేష్

రేపు మండల సర్వసభ్య సమావేశం

పంగులూరు, అక్టోబరు, 21 (ఆంధ్రజ్యోతి) : మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 23వ తేదీ బుధవారం ఉదయం 10.30 గంటలకు జరుగుతుందని ఎంపీడీవో కె.స్వరూపారాణి తెలిపారు. ఎంపీపీ తేళ్ల నాగమ్మ అధ్యక్షతన జరిగే సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

ప్రభుత్వ కార్యాలయం వరకు సీసీ రోడ్డు

ఇంకొల్లు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : గంగవరం ఆర్అండ్‌బీ రహదారి నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు సీసీ రోడ్డు మంజూరైందని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలపారు. అధ్వానంగా ఉన్న మట్టి రోడ్డును సీసీ రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు అనుమతి లభించినట్లు తెలిపారు. పల్లెపండుగ కార్యక్రమంలో 150 మీటర్ల పొడవున ఉన్న ఈ దారిలో నెలరోజుల్లో సీసీ రోడ్డును నిర్మిస్తామని తెలిపారు.

నేటి నుంచి ఆధార్ క్యాంప్‌లు

అద్దంకిటౌన్, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): అద్దంకి మండలంలోని ఆయా సచివాలయాలల్లో ఈ నెల 22వ తేదీనుంచి 25వ తేదీ వరకు ఆధార్ క్యాంప్‌లను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బత్తిని సింగయ్య సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22వ తేదీన చక్రాయపాలెం, శింగరకొండపాలెం, ధేనువకొండ సచివాలయాలల్లో, 23న వెంపరాల, చిన్నకొత్తపల్లి, కొటికలపూడి, 24న ఉప్పలపాడు, కలవకూరు, తిమ్మాయపాలెం, 25వ తేదీన ధర్మవరం, జార్లపాలెం, నాగులపాడు సచివాలయాల పరిధిలో ఆధార్ క్యాంప్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు. కొత్త ఆధార్ నమోదుతో ఆధార్ తీసుకొని పదేళ్లు దాటిన వారికి బయోమెట్రిక్ అప్‌డేట్, అడ్రస్ మార్పులు, వయస్సు, పేరు మార్పు, ఫోన్ నెంబర్ అప్‌డేట్, ఐదేళ్లలోపు చిన్నారులకు ఆధార్ కార్డుల జారీ వంటి సేవలను అందించడం జరుగుతుందని ఆయా గ్రామాల పరిధిలోని ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగపర్చుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

నేటి నుంచి గ్రామసభలు

పంగులూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : రీసర్వే జరిగిన గ్రామాలలో తలెత్తిన సమస్యల పరిష్కారానికి నేటి నుంచి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు మండల తహశిల్దార్ పోపూరి శింగారావు తెలిపారు. 22 మంగళవారం రేణంగివరం, 24న తూర్పు కొప్పెరపాడు, 26న కశ్యాపురం, 29న కోటపాడు, నవంబరు 1న అలవలపాడు, 2న చందలూరు గ్రామాలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు శింగారావు తెలిపారు. రీ సర్వే ప్రక్రియలో జరిగిన పొరపాట్లను సవరించేందుకు ఈ సభలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సభలలో మండల తహసీల్దార్‌తో పాటు సర్వేయర్, రీసర్వే డీటీ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, గ్రామ సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి పాల్గొంటారని తెలిపారు. రైతులు రీసర్వేలో తలెత్తిన భూసమస్యల పరిష్కారానికి అర్జీలు అందచేసి తమ సమస్యలు పరిస్కరించుకోవాలని తహశిల్దార్ శింగారావు కోరారు.

యద్దనపూడి : రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించనున్నట్లు తహసీల్దార్ సోమవారం ప్రకటనలో తెలిపారు. గతంలో మండలంలో రెవెన్యూ అధికారులతో రీసర్వే జరిగిన గ్రామాలలో రైతులు, భూముల యజమానుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 23వ తేదీ బుధవారం నుంచి మండలంలోని నాలుగు గ్రామాలలో గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమస్యలు ఉన్నవారు అర్జీలు అందజేస్తే పరిష్కరిస్తామన్నారు. 23న గన్నవరం, 24న వింజనంపాడు, 25న జాగర్లమూడి, 26వ తేదీన యద్దనపూడిలో సభలు జరుగుతాయని తెలిపారు.

చిత్రలేఖనంలో చీరాల విద్యార్థినికి జిల్లాస్థాయి అవార్డు

ఈపూరుపాలెం(చీరాలటౌన్), అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : అంతర్జాతీయ దినోత్సవంగా నిర్వహించిన జిల్లా స్థాయి చిత్రలేఖనం పోటీల్లో ఈపూరుపాలెం బాలికోన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని మణిచందన రెండవ బహుమతి సాధించింది. ఈక్రమంలో సోమవారం కలెక్టర్ వెంకటమురళి ద్వారా అవార్డును అందుకుంది. దీంతో పలువురు ఆమెను ప్రశంసించారు.

చిన్నారులకు గొడుగుల పంపిణీ

పర్చూరు, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): మండలం కొమర్నేనివారిపాలెంలోని ఎంపీపీయూపీ పాఠశాలలోని చిన్నారులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఉచితంగా గొడుగులను పంపిణీ చేశారు. వానలు కురుస్తుండడంతో పాఠశాలకు వెళ్లేందుకు రొటేరియన్ నాగభైరు శ్రీనివాసరావు ఆర్థిక సహకారంతో సమకూర్చిన గొడుగులను క్లబ్ ప్రతినిధులు అందజేశారు. ఈసందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు స్వచ్ఛమైన మంచినీటిని అందించేందుకు ఇప్పటికే ఆర్వో ప్లాంట్‌లను కూడా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్, కార్యదర్శి కోమటి అంజనేయులు, పంబి సదానందరెడ్డి, పోలిశెట్టి చంద్రశేఖరరావు, గ్రామ సర్పంచ్ మున్నంగి వెంకటసుబ్బయ్య, క్లబ్ సిబ్బంది రామకృష్ణ పాల్గొన్నారు.


గొడులతో చిన్నారులు